## కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయండి

**-సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు**

**చౌటకూరు, జులై 2, ప్రభాతవార్త:** ఈ నెల 10వ తారీఖున నిర్వహించే కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని శివంపేట గ్రామ శివారులోని సిబిఎల్ పరిశ్రమలో సిఐటియు సమావేశానికి చుక్క రాములు ముఖ్య అతిథిగా హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విదానాలను నిరసిస్తూ నిర్వహించే డిమాండ్స్ డేకు ప్రతి కార్మికుడు హాజరు కావాలని సూచించారు. కార్మికులకు కనీసం 26వేల రూపాయలను వేతనంగా అందించాలని డిమాండ్ చేశారు. ఐటి రంగంలో లేబర్ చట్టాల రద్దుకు వ్యతిరేకంగా పెరిగిన ధరలను తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జీఓలకు సవరణ చేసిన వేతనాలు అందించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి మల్లేష్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప బాగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రసన్నారావు, ఆఫీస్ బేరర్స్ నాగభూషణం, మల్లారెడ్డి, దేవరాజ్, సత్యనారాయణ, చంద్రయ్య, సురేష్, విఠల్, శ్రీను, జలీల్, యాదగిరి, విజయరాజు తదితరుల పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## కార్యదర్శుల డిప్యూటేషన్‌ను రద్దు చేయాలి

**జడ్‌పిటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్‌నాయక్**

నారాయణఖేడ్ టౌన్, జులై 2, ప్రభాతవార్త: ఆయా పంచాయితీల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శుల డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని నారాయణఖేడ్ జడ్పీటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్ నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో జిల్లా పంచాయితీ అధికారికి సాయిబాబాకు జడ్పీటిసి కార్యదర్శుల డిప్యూటేసన్‌ను రద్దు చేయాలని వినతి పత్రం అందచేశారు. ఈసందర్బంగా జడ్పీటిసి మాట్లాడుతూ మారు మూల గ్రామాలు, తండాల్లో విధులు నిర్వహించాల్సిన పంచాయితీ కార్యదర్శులు తమ పలుకుబడితో ఇతర చోట్లకు డిప్యూటేషన్ వేయించుకుంటున్నారన్నారు. డిప్యూటేషన్‌ల మూలంగా మారు మూల గ్రామాలు, తండాల ప్రజలకు కార్యదర్శులు అందుబాటులో లేక అవస్థలు పడాల్సి వస్తోందని విచారం వ్యక్తం చేశారు. డిప్యూటేషన్‌ను రద్దు చేసి ప్రజలకు సౌకర్యం కలిగేలా చూడాలని అధికారికి వినతి చేశారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, మండల బిఆర్ఎష్ ఉపాధ్యక్షులు నర్సింహులు యాదవ్, ప్రసాద్‌లు ఉన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

**అటవీ హద్దులు, ఆక్రమణలపై**

## ఫారెస్ట్, రెవెన్యూ జాయింట్ సర్వే పూర్తిచేయాలి

**జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అటవీ హద్దులను నిర్ధారించుట, అక్రమణలను తొలగించుటకు ఫారెస్ట్, రెవెన్యూ జాయింట్ సర్వే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 23738 హెక్టార్ల అటవీ విస్తీరణం 77 ప్రాంతాలలో కలదని పేర్కొన్నారు. అటవీ హద్దులను నిర్ధారించుటకు అక్రమణల తొలగించుటకు అటవీ, రెవెన్యూ శాఖలు జాయింట్ సర్వే పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అటవీ బ్లాక్‌లను తగినట్లు నోటీపై చేయుటకు వివాదాలను త్వరగా పరిష్కరించాలన్నారు. ఒవెన్యూ రికార్డులలో అటవీ బ్లాక్‌లను చేర్చాలన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు వేసవికాలంలో మంటల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాస్, సిద్దిపేట అర్డీఓ సదానందం, ఫారెస్ట్ రేంజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి

**అడిషనల్ డిసిపి మల్లారెడ్డి**



మహిళా పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న మల్లారెడ్డి

**సిద్దిపేట అర్బన్, జులై 2, ప్రభాతవార్త:** మహిళల రక్షణకు పెద్ద పీట వేయాలని అడిషనల్ డీసీపీ ఎస్.మల్లారెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్ అవరణలో ఉన్న మహిళా పోలీసు స్టేషన్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర బ్బంగా అడిషనల్ డీసీపీ ఎస్.మల్లారెడ్డి మహిళా పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి పోలీసు స్టేషన్ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల దరఖాస్తు పై వెంటనే స్పందించాలని ఎలాంటి అలసత్వం చేయొద్దన్నారు. దరఖాస్తు రాగానే ఇరు వర్గాలను పిలిపించి మూడు సార్లు కౌన్సిలింగ్ ఇప్పించాలన్నారు. కౌన్సిలింగ్ ద్వారా ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయన్నారు. ప్రతి దరఖాస్తు రశీదు ఇవ్వాలన్నారు. భరోసా సెంటర్ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పిల్లలకు మహిళలకు సేవలు అందించాలన్నారు. స్టేషన్‌కు వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించి మహిళా బాధితులకు సత్వర సేవలు అందించాలన్నారు. మహిళా పోలీసు స్టేషన్‌లో సీఐ దుర్గ అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అయన వెంట సిద్దిపేట ఏసీపీ మధు, మహిళా పోలీసు స్టేషన్ సీఐ దుర్గ, టౌన్ సీఐ లక్ష్మీబాబు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 1504 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషన్ అభియాన్

**-జిల్లా సంక్షేమ శాఖ అధికారి లలితకుమారి**



మాట్లాడుతున్న లలితకుమారి

**కంది, జులై 2, ప్రభాతవార్త:** జిల్లాలోని 1504 అంగన్‌వాడి కేంద్రాల్లో పోషన్ అభియాన్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి లలితకుమారి అన్నారు.కాశీపూర గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బరువు, ఎత్తు మేళను నిర్వహించారు. ఈ సందర్బంగా లలితకుమారి మాట్లాడుతూ గ్రామాల్లో అనువైన ప్రాంతాల్లో (అంగన్‌వాడి,పంచాయతీ కార్యాలయం, సబ్‌సెంటర్, కమ్యూనిటీ భవనాలు) విద్యార్థులకు పోషణ స్థితి నిర్ధారణ చేయాలని సూచించారు. చిన్నారుల తల్లిదండ్రులు, పంచాయతీ కార్యదర్శి, ఎస్‌హెచ్‌సి సభ్యులు, ఏఎన్ఎం, ఆశవర్కర్లు సమక్షంలో ఎత్తు మేళను నిర్వహించాలన్నారు. వయసుకు తగ్గ బరువు, ఎత్తులేని పిల్లలను గుర్తించి ఎన్‌హెచ్‌టిఎస్ యాప్‌లో వాలిడిటీ ఆఫ్ గ్రోత్ స్టేటస్‌లో విధిగా నమోదు చేయాలన్నారు.యాప్‌లో నమోదు చేసిన విద్యార్థులకు అదనపు ఆహారం అందించి అందరిలా అరోగ్యంగా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ విశ్వనీత, పోషణ్ అభియాన్ డిసి సౌమ్య, మాజీ సర్పంచ్, ఎంపిటిసి, ఎస్‌జిహెచ్ సభ్యులు, ఆశ వర్కర్లు, పంచాయితీ కార్యదర్శి, అంగన్‌వాడి టీచర్లు శారద , జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సారూ.. మమల్ని విడిచి వెళ్లొద్దు

**రాయపోల్ జులై 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 ఏళ్లుగా విధులు నిర్వహించిన తెలుగు ఉపాధ్యాయులు ఎన్.శ్రీనివాస్ అక్కన్నపేట మండలం మోత్కుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. మంగళవారం పాఠశాల నుంచి రిలీవ్ అయ్యారు.ఈ సందర్బంగా విద్యార్థులు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ చుట్టచేరి సారూ వెళ్లవద్దు అంటూ కంటతడి పెట్టుకున్నారు. విద్యార్థులకు మంచి విషయాలు బోధించడంతోపాటు,పాఠశాల అభివృద్దికి ఆయన ఎంతో కృషి చేశారని గ్రామస్తులు కొనియడారు.



ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను వెళ్లొద్దంటూ వేడుకుంటున్న విద్యార్థులు

# విద్యుత్ మెటీరియల్ గోదాం తరలింపు నిలిపివేత

### జడ్పీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం



జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి బ్యూరో, జులై2 ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలో సంగారెడ్డిలోఉన్న విద్యుత్ మెటీరియల్ గోదాంను సిద్ధిపేటకు తరలించడంతో సమస్యలు తలెత్తుతాయని, ఆ ఉత్తర్వులను నిలిపివేయాలని జెడ్పీ సమావేశంలో ఎమ్మెల్యేలు, సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ హేమలతశేఖర్‌గౌడ్ అధ్యక్షతన జిల్లా పరిషత్ చివరి సాధారణ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యుత్ శాఖలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, దరఖాస్తు చేసి నెలలు గడిచినా సమస్యలు పరిష్కారం కావడం లేదని జెడ్పీటీసీలు, ఎంపీపీలు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా శివ్వంపేట మండలంలోని ఓ వెంచర్ యాజమాన్యం రైతులను పొలాల్లోకి వెళ్లనీయకుండా కంచె వేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారి పొలాలకు విద్యుత్ కట్ చేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ప్రశ్నించారు. రైతులను ఇబ్బందులు పెడుతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. జనవరి నుంచి ఇప్పటి వరకు విద్యుత్ మెటీరియల్ రావడం లేదని, ఇలా అయితే విద్యుత్ సమస్యలు తీరుతాయా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. పెద్దశంకరంపేటలో విద్యుత్ అధికారి శంకర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఐరన్ స్థంభాల వద్ద సిమెంట్ స్తంభాలు వేయాలని చెప్పినా ఇప్పటివరకు పట్టించుకోవడం లేదని ఎంపీపీ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. శంకర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బడుల్లో టైలెట్స్ సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు తెలిపారు. కొన్ని స్కూళ్ల వద్ద టైలెట్స్ ఉన్నప్పటికీ నిర్వహణ లేకపోవడంతో అపరిశుభ్రత నెలకొని అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని సభ్యులు తెలిపారు. నార్సింగి ఆరోగ్య కేంద్రంలో డెలివరీలు ఆగిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, స్టాఫ్ కొరత తీర్చాలని జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, పల్లె దవాఖానా ప్రారంభం కాలేదని ఎంపీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. స్టాఫ్ నియామకాలు ఎన్నికలకోడ్ మూలంగా నిలిచాయని, త్వరలో అన్ని పీహెచ్‌సీలకు నియామక ప్రక్రియ సాగుతుందని జిల్లా వైద్యాధికారి తెలిపారు. తూప్రాన్‌లో బ్లడ్ యూనిట్ త్వరగా ప్రారంభించాలని జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్ సూచించారు. జిల్లా కేంద్రంలో డయాలసిస్ రోగుల కోసం ఏర్పాటుచేసిన కేంద్రంలో పారిశుధ్యం దారుణంగాఉందని ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి అన్నారు. పారిశుధ్యం, మరుగుదొడ్లు సక్రమంగా లేకపోవడంవల్ల డయాలసిస్‌కు వచ్చే వారు మరింత రోగాలబారిన పడే అవకాశం ఉందని, కలెక్టర్ దృష్టిసారించి సమస్యలను తీర్చాలన్నారు.

**విద్యుత్ అంతరాయాలకు స్థానిక సమస్యలే కారణం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

జిల్లాలో అప్రకటిత విద్యుత్ కోతల వల్ల ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు ప్రస్తావించగా కలెక్టర్ స్పందించి జిల్లాలో ఎక్కడా విద్యుత్ కోతలు లేవని స్పష్టం చేశారు. గతంలో విద్యుత్ సరఫరా, వాడకం ఎలా ఉందో ప్రస్తుతం అలానే ఉందన్నారు. విద్యుత్ అంతరాయానికి స్థానిక సమస్యలే కారణమని తెలిపారు. వర్షాలు పడటం, మరమ్మతుల ప్రక్రియలో భాగంగా అంతరాయం కలిగి ఉండొచ్చు కానీ విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేవని తెలిపారు.

**సాదా సీదాగా జరిగిన చివరి జెడ్పీ సమావేశం...**

జిల్లా పరిషత్ చివరి సాధారణ సర్వ సభ్య సమావేశం సాదాసీదాగానే ముగిసింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, అధికార పక్ష నాయకులు ఉన్నప్పటికీ సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చలు లేకుండానే ముగించారు. ఏజెండాలోని అంశాలను చర్చించాల్సి ఉండగా మొక్కుబడిగా కొన్ని శాఖల సమస్యలను ప్రస్తావించి చివరి సమావేశాన్ని ముగించారు. అనంతరం జిల్లా పరిషత్ పాలవకవర్గం పదవీ కాలం ముగియడంతో జెడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్‌తో పాటు జిల్లాలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలను ఘనంగా సన్మానించారు. కలెక్టర్ రాహుల్ రాజ్‌తోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ సభ్యులను శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, ఎమ్మెల్సీలు సుభాష్‌రెడ్డి, యాదవరెడ్డితో పాటు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

## మిషన్ భగీరథ పన్ను రద్దు చేయాలంటూ మున్సిపల్ కార్యాలయం ఎదుట పట్టణ వాసుల ఆందోళన

**హుస్నాబాద్, జులై 2, ప్రభాతవార్త :** గత ప్రభుత్వం ఉచితంగా అందించిన మిషన్ భగీరథ నీటికి కాంగ్రెస్ ప్రభుత్వం పన్నులు విధిస్తోందని,ఆ పన్నులను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు పట్టణ వాసులు. వివరాల్లోకి వెళ్తే హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట పట్టణ ప్రజలతో పాటు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లిఖార్జునరెడ్డి, బిఎస్పి నియోజకవర్గ నాయకులు పచ్చిమట్ల రవిందర్‌లు ధర్నా నిర్వహించారు.గత ప్రభుత్వం ఉచితంగా అందించిన నీటికి ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రజలపై భారం మోపుతోందన్నారు.ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే,మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పన్ను భారం నుండి ప్రజలకు విముక్తి చేయాలన్నారు. లేకుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం కమిషనర్ మల్లిఖార్జున్‌కు వినతి పత్రం అందజేశారు.

## ఉద్యమ గాన కోకిల పురస్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

**హుస్నాబాద్, జులై 2, ప్రభాతవార్త :** ఉత్తర తెలంగాణ ప్రాంతానికి చెందిన ఉద్యత గాయకులకు తమ సంస్థ ద్వార సత్కరించే కార్యక్రమం చేపట్టినట్లు ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ సంస్థ ఉత్తర తెలంగాణ ప్రధాన కార్యదర్శి ముక్కర సంపత్ ఒక ప్రకటనలో తెలిపారుజీ సందర్బంగా విడుదల చేసిన ప్రకటనలో ఉత్తర తెలంగాణకు చెందిన 30మంది సీనియర్ నాయకులకు ఉద్యమ గాన కోకిల బిరుదుతో పాటు పురస్కారం అందిచడం జరుగుతుందని.ఇందుకోసం 40 సంవత్సరాలు పైబడి సమాజంలో సమాజాన్ని తమ పాటలతో ప్రభావితం చేసిన వారు కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలకు చెందిన వారు తమ కార్యక్రమాలకు సంబందించిన క్లిప్పింగ్, ఫోటోలు, పర్టిఫికెట్లను 9441797207 నంబర్‌కు వాట్సప్‌లో 5వ తేదీలోగా పంపిచి దరఖాస్తు చేసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిదులు,నాయకులు

## శంకుస్థాపనకు ఆహ్వానించకపోవడం బాధాకరం

**జడిపిటిసి బాబ్యనాయక్**

**నర్సాపూర్ జులై 2, ప్రభాతవార్త :** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్మించ తలపెట్టిన మండల పరిషత్ కాంప్లెక్స్ భవన సముదయాల నిర్మాణానికి సోమవారం నిర్వహించిన శంఖుస్థాపనకు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను ఆహ్వానించకపోవడం బాధాకరమని జడ్పిటీసి బాబ్యానాయక్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ మండల పరిషత్ కాంప్లెక్స్ భవన సముదాయాల నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమానికి అధికారులు కేవలం కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను, కాంగ్రెస్ నాయకులను మాత్రమే ఆహ్వానించి శంఖుస్థాపన చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఆది ప్రొటోకాల్ నిబంధనలకు విరుద్దమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొటోకాల్ పాటించని అధికారుల పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల జడ్పిటీసి బాబ్యానాయక్, ఎంపిపి ఉపాధ్యక్షులువెంకటనర్సింగరావు ల తో పాటు మున్సిఫల్ వైస్‌చైర్మన్ నహిమొద్దీన్, బిఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, జితేందర్‌రెడ్డి, సూరారం నర్సింలు, బిక్కునాయక్, షేక్ హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

**గజ్వేల్, జులై 2 (ప్రభాతవార్త):** పంటలపై సలహాలు,సూచనలు శాస్త్రవేత్తలు, రాష్ట్ర వ్యవసాయ అధికారులు హైదరాబాద్ వారిచే రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గజ్వేల్‌లోని రైతువేదిక వద్ద సమగ్ర వ్యవసాయం నుంచి వచ్చే లాభాలు రైతులకు వివరించారు. ఇందులో మేకలు, గొర్రెలు, పశువుల పెంపకం, సేంద్రీయ వ్యవసాయం, పంటలో కలుపు నివారణ, అంతర పంటల సాగువిధానం, పురుగు మందుల, ఎరువుల యాజమాన్య పద్దతులు వివరించడం జరిగింది. ప్రతి మంగళవారం గజ్వేల్ రైతు వేదిక వద్ద రైతు నేస్తం కార్యక్రమం ద్వారా డివిజన్‌లోని రైతులతో వ్యవసాయ శాఖ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏడిఏ బాబునాయక్ తెలిపారు.కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పాల్గొంటారని, రైతులు ప్రతి మంగళవారం రైతు వేదికలో జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి హాజరుకావాలని సూచించారు. రైతులు అవసరమైన సమాచారం తీసుకొని అభివృద్ధి చెందాలని ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ నాగరాజు, ప్రియదర్శిని పాల్గొన్నారు.

# వాహనాలకు సైలెన్సర్లు మారిస్తే చర్యలు : ఎస్‌పి



మాడిఫైడ్ సలెన్సర్‌లను ధ్వంసం చేస్తున్న పోలీసులు

**సంగారెడ్డి టౌన్, జులై 2, ప్రభాతవార్త:** వాహనాలకు బిగించే సైలెన్స్‌లను మాడిఫైడ్ చేస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి హెచ్చరించారు. మంగళవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ కార్యాలయంవద్ద ఎస్‌పి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలకు ఉన్న సైలెన్సర్లను మాడిఫైడ్ చేసి బిగించుకుంటే పద్ద శబ్దాలతోపాటు పొల్యూషన్ వస్తుందని, సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతారని, అందుకు మాడిఫైడ్ సైలెన్సర్లు బిగించుకుంటే వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా ట్రాఫిక్ పోలీసులు అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతూ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నారన్నారు. మంగళవారం జాతీయ రహదారిపై ఆకతాయిలు తోలుతున్న వాహనాలకు ఏర్పాటు చేసుకున్న మాడిఫైడ్ 3లక్ష విలువ గల 72 సైలెన్సర్‌లను ట్రాఫిక్ పోలీసు ధ్వంసం చేశారన్నారు. ప్రజలు సురక్షిత ప్రయాణానికి జిల్లా పోలీసు శాఖ పలురకాల ఎన్ఫోర్స్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్, యు టర్న్, ఫ్రీలెఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు నాకబందీ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం, సాయంత్రం స్కూల్,కళాశాల బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రమాదాల నివారణకు పోలీసులు చేస్తున్న కృషికి జిల్లా ప్రజలు తమవంతు సహకరించాలని జిల్లా ప్రజలకు ఎస్‌పి రూపేష్ చెన్నూరి సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ సంజీవరావు, సంగారెడ్డి డిఎస్‌పి సత్తయ్య గౌడ్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ సుమన్, సంగారెడ్డి టౌన్ ఇన్స్‌పెక్టర్ భాస్కర్, రూరల్ ఇన్స్‌పెక్టర్ అశోక్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.





మాట్లాడుతున్న సిద్దిపేట ఎసిపి మధు

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**సిద్దిపేట ఎసిపి మధు**

**కొండపాక, జులై 2, ప్రభాతవార్త :** ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట ఎసిపి మధు విద్యార్థులకు సూచించారు. మంగళవారం మర్పడ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గురు సిఐలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కమ్యూనిటి పోలిసింగ్‌లో భాగంగా సిద్దిపేట కమిషనర్ అదేశాల మేరకు మహిళలకు, బాలికలకు రక్షణగా ఉన్న చట్టాల గురించి అయన అవగహన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. బాల్య వివాహల వల్ల కలిగే నష్టాల గురించి, ఈవ్ టిచింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సోషల్ మిడియా దాని పరిణమాల గురించి, సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 గురించి, నేరాలు, డ్రగ్స్, మత్తు పదర్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, మరికొన్ని ముఖ్యమైన అంశాలను వివరించారు. అనంతరం మహిళా పోలీస్ స్టేషన్ సిఐ దుర్గ, త్రి టౌన్ సిఐ విద్యాసాగర్, ట్రాఫిక్ సిఐ రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భైరయ్య, ఉపాధ్యాయులు షీ టీమ్ సిబ్బంది, కిషన్, ఎఎస్ఐ, పిసి ప్రవీణ్, మహిళా కానిస్టేబుళ్ళు మమత, వీణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సఫాయి కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి



చాట్లపల్లిలో భిక్షాటన చేస్తున్న సపాయి కార్మికులు

**జగదేవ్‌పూర్, జులై 2 (ప్రభాతవార్త):** గ్రామపంచాయతీల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొనకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు నిర్వర్తించి ప్రజల ఆరోగ్యానికి తోడ్పడుతున్న తమకు ఆరునెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఆర్థికఇబ్బందులతో సతమతమవుతున్నామని పారిశుధ్య కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు లింగారి యాదగిరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల్లో సపాయి కార్మికులు భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా ఇంత వరకు గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో జీతభత్యాలు అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. పనిచేస్తేనే పూటగడిచే బతుకులు మావి అని, అలాంటి మాకు వేతనాలు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చొరవ తీసుకొని వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది నర్సింలు, మల్లయ్య, భిక్షపతి, సాయిలు, లింగవ్వ, మల్లమ్మ, కనకవ్వ, లక్ష్మి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీల కోసం వచ్చిన ఉపాధ్యాయులకు వసతులు కరువు



ఎంఈవో కార్యాలయంలో వసతులు లేక చెట్ల కింద కూర్చుని వేచి చూస్తున్న బదిలీ కోసం వచ్చిన ఉపాధ్యాయులు

**నర్సాపూర్ జులై 2. ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు అన్‌లైన్‌లో చేపట్టారు. అయితే నర్సాపూర్ నియోజకవర్గంలోని పలు మండలాలకు బదిలీ ఆయిన ఉపాధ్యాయులు, బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయులు ఒక్కసారిగా నర్సాపూర్ మండల విధ్యాధికారి కార్యాలయానికివచ్చారు. మండల విధ్యాదికారి కార్యాలయంలో ఎటువంటి వసతులు లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నియోజకవర్గం అన్ని మండలాలకు ఒకే ఒక్క మండల విధ్యాధికారి ఉండటం వల్ల నర్సాపూర్ మండల విధ్యాదికారి కార్యాలయం ఉపాధ్యాయులతో కిక్కిరిసిపోయింది. ఉపాధ్యాయులు రిలీవింగ్, జాయినింగ్ ఉత్తర్వులు తీసుకోవడానికి విద్యాధికారి కార్యాలయానికి వచ్చారు. కాగా కార్యాలయంలో సరైన వసతులులేక పాత ఎంపిడివో కార్యాలయం శిధిలావస్థకు చేరిన భవనంలో, చెట్లకింద, ఆరుబయట కూర్చొని ఉపాధ్యాయులు బదిలీ ఉత్తర్వుల ఫార్మెట్‌ను పూర్తి చేసుకున్నారు. నియోజకవర్గానికి ఒక్కరే విధ్యాదికారి ఉండటంతో నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు నర్సాపూర్‌మండల విధ్యాదికారి కార్యాలయానికి తరలి వచ్చినందున అందరి ఉపాధ్యాయులకు ఆర్డర్‌లు ఇవ్వడానికి సమయం పడుతున్నందున ఉపాధ్యాయులు వేచి చూడాల్సి వచ్చింది.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ లో మండల విధ్యాదికారి కార్యాలయం ప్రత్యేకంగా విశాలమైన హాలు నిర్మించి సరైన వసతి సౌకర్యాలు కల్పించాలని పలువురు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీకృష్ణానంద సరస్వతి స్వామి, శ్రీమధుసూదనానంద సరస్వతి స్వామి జయంత్యోత్సవాలు

**కొల్చారం, జులై2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేట ఆశ్రమంలో పూర్వాశ్రమ పీఠాధిపతి శ్రీకృష్ణానంద సరస్వతిస్వామి జయంతోత్సవాలు, శ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామి జయంతోత్సవాలు మంగళవారం జరిగాయి. అమ్మవారికి పూజలు, శివలింగానికి తీర్థపూజ ఆశ్రమ పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం కృష్ణానంద స్వామి పాద పూజ భక్తుల దత్త నామ స్మరణల మధ్య కనులు పండుగలా నిర్వహించారు. ఈ సందర్బంగా మాధవానంద సరస్వతిస్వామి మాట్లాడుతూ సమాజంలో సనాత ధర్మాన్ని, గురువు స్థానాన్ని పెంపొందించడంలో కృష్ణానంద స్వామి వారి ప్రచార కార్యక్రమాలు దేశంలోని అన్ని స్థానాల్లో కొనసాగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు ఎదుటివారి పట్ల ప్రేమ భావాన్ని కలిగి ఉండటం, భగవంతుని దర్శించడం ద్వారా శాంతి సౌఖ్యాలత ప్రశాంత వాతావరణంలో ఏర్పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు స్వామి వార్ల ఆశీస్సులు, తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో స్వామి శిష్య బృందం, జూలకంటి సంగమేశ్వర్, బొజ్జ వీరేశం, బొజ్జ వెంకటరమణ, అవుసుల పాండురంగాచారి, మదిర పురందరీకం, కాముని ప్రభాకర్, కాముని శ్రీనివాస్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలి

**జిల్లెడు చౌదరిగూడ, జూలై 2,ప్రభాతవార్త :**
గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న కార్మికుల పనిలో మల్టి పర్పర్ పనుల విధానిన్ని రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయితీ వర్కస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ ప్రవీన్‌కుమార్‌కు గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయమంలో కొన్ని సమస్యలు పరిష్కరం చేశారని ఆయన అన్నారు. మరిన్ని సమస్యలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని అన్నారు. కారోబార్లకు రూ.26వేలు, మల్టీపర్పస్ వర్కర్లకు రూ.21వేలు నెలకు చల్లించాలని ఆయన అన్నారు. వారానికి ఒక సెలవు ఇవ్వాలని ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు జారి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, రమేష్, వీరేష్, ఇదమ్మ, గోపాల్. పాపయ్య, జంగయ్య, చంద్రమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు కుర్చీలు అందజేత

**కొత్తూర్, జూలై 2, ప్రభాతవార్త :**
సేవా కార్యక్రమాలు చేపట్టడంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేకుండా తనకు తానే సాటి అని నిరూపించుకున్న వైనం. కొత్తూర్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి తన సొంత ఖర్చులతో సుమారు 400పైగా కూర్చీలను అందజేశారు. తను రాజకీయాల్లోకి అడిగి పెట్టినప్పటి నుండి గ్రామస్థాయి నుండి మండలస్థాయి వరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో తనకంటూ ముద్ర వేసుకున్నారు. అటు రాజకీయపరంగా ఇటు వ్యక్తిగతంగా ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉండి ఎంతో మందికి చేయూ తనందించిన నేస్తంగా నిలిచారు. పిలిస్తే పలికే నేస్తంగా, గడపకి ఒక ఇంటి బిడ్డగా నిలిచారు. ప్రతి గ్రామంలలో తను ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రతి గ్రామానికి తన సొంత నిధులతో అనేక అభివృద్ధి ఎలా ఉంటుందో తెలిసేలా ప్రతతి ఒక్క నాయకుడికి ఆదర్శంగా నిలిచాడు. మండలంలో తను చేసే అభివృద్ధి కార్యక్రమాల ద్వారా జిల్లా స్థాయిలో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచాడు. తన పదవి కాలం నేటితో పూర్తి కావడంతో తన సొంత నిధులతో సుమాలు 400కొచ్చిలను ప్రభుత్వ కార్యాలయాలకు అందజేయడం జరిగిందని ఎంపీపీ తెలిఎపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో అరుందతి, తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్‌రెడ్డి, లింగం నాయక్, మాజీ ఉప సర్పంచ్ దయానందగుప్తా, నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, సిద్దుగౌడ్, జయేందర్‌రెడ్డి, రమేష్‌నాయక్, జంగయ్యయాదవ్, దయానంద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బాధ్యత' గా పేద విద్యార్థులకు చేయూత

**కొడంగల్,జూలై 2ప్రభాతవార్త**
కొడంగల్ పట్టణానికి చెందిన పలువురు బాల్య మిత్రులు బాధ్యత స్వచ్ఛంధ సేవా సంస్థ ఏర్పాటుతో ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తమవంతు సహాయం అందిస్తున్నారు.తాము సంపాదించిన దాంట్లో ప్రతినెల కొంత మొత్తం జమ చేస్తు పేద విద్యార్థులకు చేయూత నందిస్తున్నారు.ఈ క్రమంలో మంగళవారం మండల పరిధిలోని ఐనాన్‌పల్లి,చిట్లపల్లి,పోషమ్మతండా,మైసమ్మతండా,ఖాజాఅహ్మద్‌పల్లి, సంగాయపల్లి,లక్ష్మీపల్లి,అనా న్తరం,బొంరాస్‌పేట్ మండలంలోని నాజ్‌ఖాన్‌పల్లి తదితర గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో 400 మంది విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు,వాటర్ క్యాన్‌లను పంపిణీ చేశారు.బాల్యమిత్రులు చేసిన సహాయానికి ఆయా గ్రామాల ప్రజలు,మాజీ సర్పంచ్‌లు,ఉపాద్యాయులు బాధ్యత స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిధులను అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు మురారి వశిష్ట,కిట్టుస్వామి,కట్కం శివకుమార్‌గుప్త, నగేష్,లక్ష్మీనారాయణ జ్యోతి,అనందర్‌కుమార్ లాహోటీ,కట్కం వెంకటేష్,దుబ్బాస్ క్రిష్ణారావు,కానుకుర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎంపిపి భూమిపూజ



కాచవాని సింగారంలో పైపులైన్ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 2, ప్రభాతవార్త:**
మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి 15 వ ఫైనాన్స్ కమిషన్, మండల పరిషత్ నిధులతో పలు అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్, కాచవాని సింగారం, ప్రతాప సింగారం తదితర గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అవుశాపూర్ గ్రామంలో లక్షా రూపాయలు, మహేశ్వర్ నగర్ కాలనీలో రెండు లక్షల రూపాయలతో వాటర్ పైపులైన్ ఏర్పాటు, భూగర్భ డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ, ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వై. లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్‌లు కొంతం వెంకట్‌రెడ్డి, నాయకులు రమేశ్, వై. మశ్చేందర్ రెడ్డి, బస్వరాజు గౌడ్, బాల్‌రాజ్ గౌడ్, శంకర్ ముదిరాజ్, దినేశ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాలె యాదయ్యకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



ఎమ్మెల్యే కాలె యాదయ్యను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ

**షాబాద్, జూలై 2, ప్రభాతవార్త :**
ఇటీవలె కాంగ్రెస్ పార్టీలో చేరిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మంగళవారం మండల పరిధిలోని నాగర్‌గూడకు రావడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, నాయకులు జనార్ధన్‌రెడ్డి, ఖుద్దూస్, మాధవరెడ్డి, రవీందర్‌నాయక్, సంజీవరెడ్డి, కిశోర్ తదితరులు ఆయనను కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయండి

**కొందుర్గు, జూలై 2, (ప్రభాతవార్త) :** నిరుద్యోగ యువత కోసం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాలచారి డిమాండ్ చేశారు. మంగళశారం నాడు బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేవైఎం మండల అధ్యక్షులు పేరుమళ్ల యాదయ్య, ఆధ్వర్యంలో తహసీల్దార్ కె.రమేష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారంటీలను అమలు పర్చలని, జాబ్ క్యాలండర్‌ను విడుదల చేయాలని, ప్రతి నోటిఫికేషన్‌లో 33 శాతం మహిళలక రిజర్వేషన్లు కల్పించాలని, మెగా డీఎస్సీ నిర్వహించాలని ఆ వినతి ప్రతంలో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో మోసపోతున్న నిరుద్యోగులు

**కొత్తూర్, జూలై 2, ప్రభాతవార్త :**
నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం అని బీజేవైఎం నేతలు మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర యువమోర్చా పిలుపుమేరకు కొత్తూర్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు మంగలి రమేష్, మున్సిపల్ అధ్యక్షుడు నాగరాజుచారి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణలో జరుగుతున్న అన్యాయాన్ని లిఖితపూర్వకంగా రాసి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందన్నారు. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తునే ఉంది. ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. ఈ నిరుద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ వద్దకు తహసీల్దార్‌ని తీసుకెళ్లామని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేయడం జరిగింది. బీజేవైఎం రాష్ట్ర శాఖ నిరుద్యోగుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రధాన అంశాలు గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో 1:100 ప్రకారం క్యాలిపై చేయాలి. గ్రూప్=2, గ్రూప్=3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి.25వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదిలను పోస్టుపోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలి. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కేటాయించాలి. పోలీస్ కానిస్టేబుల్ నియమాకాల్లో అభ్యర్థులను అన్యాయం చేస్తున్న జీవో నెం.46ను వెంటనే రద్దు చేయాలి. జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు అంబటి శ్రీశైలం, మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీశైలం, బీజేవైఎం నాయకులు రణదీర్‌గౌడ్, బీజేవైఎం జనరల్ సెక్రటరీ ప్రశాంత్‌శివ, గణేష్, బీజేపీ సీనియర్ నాయకులు భావండ్ల మాణిక్యం, గణేష్ దాసరి, శ్రీశైలం, మల్లేష్, బీజేపీ జనరల్ సెక్రటరీ కుమార్, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు

# రేపటి విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి




ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

**ఘట్‌కేసర్, జూలై 2, ప్రభాతవార్త:**
నీట్, నెట్ పేపర్ లీకేజీలను నిరసిస్తూ ఈనెల 4న తలపెట్టిన కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి నానావత్ శివాజీనాయక్, ఉపాధ్యక్షులు వినయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి.అన్వర్‌లు విలేకరులతో మాట్లాడుతూ నీట్ పరీక్ష, నెట్ పరీక్షలను రద్దు చేసి రీఎక్షామ్ నిర్వహించాలని, ఎన్‌టిఏ సంస్థను రద్దు చేయాలనే డిమాండ్‌తో గురువారం దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. నీట్ పరీక్ష లీకేజీల అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జీతో విచారణ జరిపించాలని తిరిగి పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. నీట్ లీకేజీపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతుండగా జాతీయ స్థాయిలో నిర్వహించిన యుజీసీ-ఎన్ఇటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షలో మొత్తం 23 లక్షల 33 వేల 297 మంది యుజీజీ-ఎన్ఇటి పరీక్షలో మొత్తం 11 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, యుజిసి-ఎన్ఇటి రద్దు చేయడం వెనక అవకతవకలను మరిపించడం కోసమే అనే అనుమానాలు కల్గుతున్నాయని పేర్కొన్నారు. పరీక్షల కుంభకోణాలకు భాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) చైర్మన్ ప్రదీప్‌కుమార్ జోషి రాజీనామా చేయాలని, కేంద్ర పరీక్షల నిర్వహిణ బాధ్యత రాష్ట్రాలకు అప్పజెప్పాలని వారు డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా నుంచి ఇప్పటి వరకు విద్యార్థి సంఘాల నాయకులను అక్రమ అరెస్టులు నిర్బంధాలు, యూనివర్సిటీ స్వేచ్ఛ వక్రీకరణ, ప్రజాస్వామ్యం అణిచివేత చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థులు లేరని పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఈనెల 4 నజరిగే బంద్‌ను విజయవంతం చేసేందుకు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం సహకరించి స్వచ్ఛంధంగా బంద్ చేయాలని కోరారు. ఈసమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా తెలుగుదేశం పార్టీ జెండా పండుగలు...

**షాద్‌నగర్, జూలై 2, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోజకవర్గంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో ఊరూరా... ఆ పార్టీ జెండా పండుగలను నిర్వహిస్తున్నారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండలం కొండన్నగూడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా పండుగల్లో భాగంగా పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, బూర్గుల వెంకటయ్యగౌడ్, కొండన్నగూడ రమేష్, కుమ్మరి శ్రీను, గందం ఆనంద్, కావాలి నర్సింహులు, జి.భాస్కర్‌గౌడ్, కందూరి అంజయ్యగౌడ్, గంటల శంకరయ్య, దాసరి అనంతయ్య, ఎం.డి. రుక్మద్దీన్, వెంకట్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతా రాముల వారి కళ్యాణం

**మేడ్చల్, జులై 2. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం గ్రామంలో శ్రీ సీతా రాముల వారి కళ్యాణం వైభవంగా జరిగింది. గ్రామంలో నూతనంగా ఆలయాన్ని నిర్మించి స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించి సాంప్రదాయబద్ధంగా ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాలగిరి రాజయ్య ఇంటి నుండి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకొచ్చారు. గ్రామ ప్రజలు, భక్తులు స్వామి వారిని దర్శించుకుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

## జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డికి సన్మానం



మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

**మేడ్చల్, జులై 2. ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డిని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. మేడ్చల్‌లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సర్వసభ్య సమావేశం అనంతరం కార్యాలయం బయట జడ్పీ చైర్మన్‌తో పాటు జడ్పిటిసిలు హరివర్ధన్‌రెడ్డి, శైలజా విజయనందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలను కూడ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

**-చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం**



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు.

**చేవెళ్ల, జులై 2 ప్రభాతవార్త :** నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, నియామకాలను వెంటనే చేపట్టాలని చేవెళ్ల మాజీ శాసన సభ్యులు కెఎస్.రత్నం అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీరే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తుందని అన్నారు. నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారని విమర్శించారు. 100 రోజుల్లో ఉద్యోగ నియామకాల నోటిఫీకేషన్ ఇస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విస్మరించారని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బీజేవైఎం నాయకులు తదితరులున్నారు.

## విద్యుత్‌షాక్‌తో రెండు గేదెలు మృతి....

**షాబాద్, జూలై 2, ప్రభాతవార్త :**
విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఉబ్బగుంట గ్రామ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. బాధితుడు మోత్కూరి శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం....ఉబ్బగుంట గ్రామ సమీపంలో ఉదయం గేదెలు మేపడానికి పొలంలోకి వెళ్లగా సత్యనారాయణరెడ్డి మామిడి తోట వద్ద విద్యుత్ తీగలు వేలాడుతూ ఉన్నాయి. అది గమనించని గేదెలు గడ్డి మేస్తుండగా ప్రమాదవశాత్తు తీగలకు తగిలి రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. నిండు కడుపుతో ఉన్న రెండు గేదెలు మృతి చెందడంతో బాధితుడు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వాటి విలువ రెండు లక్షలకు పైగా ఉంటాయని ప్రభుత్వం తనను ఆదుకోవాలన్నారు.

## విపత్తు కాలం సహకరించిన వారికి ధన్యవాదాలు : ఎంపిపి పద్మారెడ్డి



ఎంపీపీని సత్కరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

**మాడ్గుల,జూన్02,ప్రభాతవార్త:-**మండలంలో విపత్తు కాలంలో సహకారం అదించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతున్నట్లు ఎంపీపీ పద్మారెడ్డి అన్నారు.నేటితో తమ పదవికాలం ముగుస్తుండడంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యాక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారయణరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ పద్మారెడ్డి తన ఐదు సంవత్సరాల అనుభవాలన్ని పంచుకున్నారు.కరోనా కష్ట కాలంతో పాటు తన కష్టకాలంలో సహకారం అధించిన ప్రతిఒక్కరికి ధన్యవాదలు తెలిపారు.ఎంపీటీసీ సభ్యులను ఘనంగా సత్కరించారు. కొల్కులపల్లి ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ పదవులు ఉన్న లేకున్నా ప్రజలల్లోనే ఉంటామన్నారు.తన తండ్రి స్వర్గీయ రుక్మరెడ్డి బాటలోనే నడుస్తామన్నారు.మాడ్గుల ఎంపీటీసీ సభ్యులు కొత్త పాండుగౌడ్ మాట్లాడుతూ తమ ఎంపీటీసీ పదవు ఉన్న లేకున్నా ప్రజల మద్యే ఉంటాం.కానీ తమకు వచ్చే నిధులు కూడ సర్పంచ్ తీర్మాణలు తీసుకోవడం బాగాలేదు అన్నారు.ఎంపీటీసీ ప్రజల ఓట్లతో గెలిచిన నమమాత్రంగా ఉండవలిసి వచ్చిందన్నారు.తమకు సహకరించిన అధికారులకు,ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఠాకూర్ బాలాజీ సింగ్, టిపిసిసి సభ్యులు సూదిని రాంరెడ్డి,నాయకులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, కొండల్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,మాజీ సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య,పులికంటి లక్ష్మయ్య,కాట్లయాదయ్యగౌడ్,ఓంప్రకాశ్‌రెడ్డి,యాదయ్యగౌడ్,జగ్‌పాల్‌రెడ్డి ,కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటిసి అనితలాలయ్యను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్యను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు కె.కృష్ణారెడ్డి,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, జూలై 2, ప్రభాతవార్త**
శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య ఐదేళ్ల పదవీకాలం ఈ నెల 5వ తేదీతో ముగుస్తున్నందున ఆమెను మర్యాదపూర్వకంగ శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు కె.కృష్ణారెడ్డి సన్మానించి అభినందించారు. మంగళవారం మేడ్చల్ జడ్పీలో సర్వపభ్య సమావేశం తరువాత జడ్పీటిసి ఎం.అనితలాలయ్యను, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిలను సన్మానించినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. ఐదేళ్ల పాటు శామీర్‌పేట మండల అభివృద్ధికి కృషి చేయటానికి జడ్పీటిసి ఎం.అనితలాలయ్య ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేశారని,సేవలు అందించారని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయనతో పాటు అలియాబాద్ గ్రామ నాయకులు బాలేశ్, మరి కొందరు కూడ పాల్గొన్నారు.

## బీమా చేయండి ధీమాగా ఉండండి

**షాబాద్, జూలై 2, ప్రభాతవార్త :** బీమా చేసుకుంటే కష్టకాలంలో ఆసరాగా నిలుస్తుందని శ్రీరామ్ జీవితబీమా షాద్‌నగర్ బ్రాంచ్ డీఎం వేణుగోపాల్‌నాయుడు అన్నారు. షాబాద్ మండల పరిధిలోని దామర్లపల్లి గ్రామానికి చెందిన సురేందర్‌రెడ్డి మృతి చెందడంతో అతని భార్య లతకు శ్రీరామ్ ఇన్స్‌రెన్స్ కంపెనీ తరపున రూ.7,72,582 చెక్కును మంగళవారం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు భీమా చేసుకుంటే కష్టకాలంలో అండగా ఉండేలా చూసుకోవాలన్నారు. బాధ్యతతో లబ్దిదారులకు భద్రత కల్పించేందుకు శ్రీరామ్ ఇన్స్‌రెన్స్ కంపెనీ కృషి చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నరేష్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ గణేష్, ఏజెంట్లు భాస్కర్, రమేష్, శ్రీనివాస్‌గౌడ్, నందుచారి తదితరులు ఉన్నారు.

## ఆశ్రమ వృద్దులకు కంటి ఆపరేషన్లు.

**షాద్‌నగర్, జూలై 2, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని ఎఫ్‌సీఎన్ ఆశ్రమానికి చెందిన నలుగురు వృద్దులకు భవానీ కంటి ఆసుపత్రిలో డాక్టర్ రెడ్యానాయక్ ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. మంగళవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ షాద్‌నగర్, రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి సహాకారంతో డాక్టర్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో భవానీ కంటి ఆసుపత్రిలో నిర్వహించిన కంటి ఆపరేషన్లు విజయవంతం అయినట్లు డాక్టర్ తెలిపారు.

## పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**షాబాద్, జూలై 2, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ సర్పంచ్ మద్దూరి శకుంతలపాండు అన్నారు. మండల పరిధిలోని చందన్‌వెల్లి గ్రామానికి చెందిన బొంతపల్లి విద్యాసాగర్‌గుప్తా తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తిమ్మారెడ్డిగూడ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికి నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్‌లను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రైవేట్‌గా ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని, ప్రభుత్వ పాఠశాలలను పరిక్షించి పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపాద్యాయులు తమవంతు కృషి చేయాలన్నారు. ఇంత గొప్ప మనసున్న దాత విద్యాసాగర్‌గుప్తాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ గుత్తి సునీతారామస్వామి, మాజీ ఎంపీటీసీ పాండు, వీరయ్య గుప్తా, వీరేశ్‌గుప్తా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న భూసేకరణ సర్వే పనులు



అప్పాయిపల్లిలో సర్వే చేయిస్తున్న తహశీల్దార్,ఎంపీపీ తదితరులు

**కొడంగల్,జూలై 2ప్రభాతవార్త**
ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మంజూరీ చేసిన మెడికల్ కళాశాల,వెటర్నరీ, నర్సింగ్ కళాశాలల ఏర్పాటుకు గాను మండలంలోని అప్పాయిపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 19లో భూ సేకరణ నమిత్తం రెవెన్యూ అధికారులు ముమ్మరంగా సర్వే పనులు చేపట్టారు.నాలుగు వైద్య కళాశాలలకు సంభందించి మంగళవారం తహశీల్దార్ విజయ్‌కుమార్,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌ల సమక్షంలో సర్వే పనులు మొదలు పెట్టారు.సర్వే నెంబర్ 19లో మొత్తం 74 ఎకరాల సర్వే పనుల్లో మంగళవారం 18 ఎకరాల సర్వే పూర్తి కావడం జరిగిందని తహశీల్దార్ తెలిపారు.మిగితా సర్వే పనులు బుధ,గురువారాల్లో పూర్తి చేస్తామని తెలిపారు. సర్వే పూర్తి అయిన అనంతరం వెంటనే స్దలం సేకరణ చేసి పనులు ప్రారంబించేందుకు అవకాశం ఉందని తహశీల్దార్ తెలిపారు.మెడికల్ కళాశాలకు సహకరిస్తున్న గ్రామస్తులు,రైతులకు వారు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఆర్ఐ శ్రుతి, సర్వేయర్ మురళీధర్‌చారీ,గోపాల్‌లతో పాటు గ్రామస్దులు,రైతులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ

**కొడంగల్,జూలై 2ప్రభాతవార్త**
పంటల సాగులో పెట్టుబడుల నిమిత్తం ప్రభుత్వం అందించనున్న రైతు భరోసాపై ప్రాథమిక వ్యవసాయ సహకర పరపతి సంఘం అద్వర్యంలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మంగళవారం కొడంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కారా ్యలయంలో పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త అద్యక్షతన రైతు అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ భూములకు మంత్రమే రైతు భరోసా సహయం అందించాలని,కొందరు 10 ఎకరాల వరకు ఇవ్వాలని, మరికొందరు ప్రభుత్వ ఉద్యోగులకు రైతు భరోసా ఇవ్వరాదని రైతులు తమతమ అభిప్రాయాలను సమావేశంలో వెల్లడించారు.రైతుల అభిప్రాయాలను ప్రభుత్వంకు చేరవేస్తామని ఆయన తెలిపారు.కార ్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, తహశీల్దార్ విజయ్‌కుమార్,వ్యవసాయ శాఖ సహయ సంచాలకులు శంకర్‌రాథోడ్,ఏఓ లావణ్య,ఏఈఓలు సుమ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఓబిసి మోర్చా అధికార ప్రతినిధిగా రాహుల్ గాజుల నియామకం



**శంషాబాద్ జూలై2,ప్రభాతవార్త :**
బిజెపి ఓబిసి మోర్చా రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా శంషాబాద్‌కు చెందిన రాహుల్ గాజులను నియమిస్తూ జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు దుద్దాల లక్ష్మీనారాయణ ప్రకటించారు.శంషాబాద్ పట్టణానికి చెందిన రాహుల్ గాజులను ఓబిసి మోర్చా అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఆయన ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.నియమానికి సహకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు చింతల నందకిషోర్ ,శంషాబాద్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దేవేందర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా రాబోయే రోజుల్లో శంషాబాద్‌లో బిజెపిని మరింత పటిష్టం చేయడానికి కృషి చేస్తానని రాహుల్ పేర్కొన్నారు.దేశానికి శ్రీరామరక్షగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారందరికి అందేవిధంగా చొరవ తీసుకుంటానని అన్నారు.

## ఎంపిటిసిల పదవీ విరమణ వీడ్కోలు సన్మానం




**యాచారం జూలై2,ప్రభాతవార్త :**
యాచారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిటిసిల పదవి విరమణ మహోత్సవ కార్యక్రమాన్ని ఎంపిడివో నరేందర్ రెడ్డి అధ్యక్షతన ఎంపిపి కొప్పు సుకన్య భాష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన మాజీ ప్రజాప్రతినిధులు మాజీ వార్డు సభ్యులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని ఎంపిటిసిలను ,ఎంపిపిలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ...ఐదేళ్ల ఎంపిపి పదవి కాలంలో ప్రజలకు అందించిన సేవలు ఎంతగానో సంతృప్తినిచ్చిందన్నారు.మానవసేవ మాధవసేవ ప్రజాసేవతో మానసిక ప్రశాంతత జీవితానికి పరమార్థం లా ఉందని అన్నారు.దేవుడు మరో మారు అవకాశం ఇస్తే ప్రజాసేవ చేస్తానని నిరుపేద అభ్యున్నతి కోసం కృషి చేస్తానన్నారు.ప్రజాప్రతినిధులు అధికారులు,ఎంపిటిసిలు కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ వారి అనుభూతులను ఎంపిపి నడుచుకున్న తీరు వారి చేసే సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొడవకంటి శ్రీనివాస్ రెడ్డి,తహసీల్దార్ అయ్యప్ప,ఎంపిడివో నరేందర్ రెడ్డి,ఎంపిడివో విజయలక్ష్మి,సూపరిండెంట్ శైలజ,ఏఈ ఉస్మాన్ ,ఎంపిటిసిలు ముప్పిడి బాబు,లక్ష్మిపతి గౌడ్,తాండ్ర లక్ష్మమ్మ, జ్యోతి అరవింద నాయక్,ఎంపిఓ శ్రీలత ,వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సెక్రెటరీలు ,తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మారాల్సిన అవసరం సబితమ్మకు లేదు

**-నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ**

**మహేశ్వరం, జులై 2 ప్రభాతవార్త :**
మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యులు పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డికి బీఆర్ఎస్ పార్టీ మారాల్సిన అవసరం ఏమాత్రం లేదని ఆయన అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ...సబితారెడ్డి పార్టీ మారుతుందని కొందరు సోషల్ మీడియాలో ప్రచారం చేసి, వారే దిష్టిబొమ్మ దహనం చేయడం కాంగ్రెస్ పార్టీ దిగజారిన రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు.

## ఐదేళ్ల సేవలను మరిచిపోలేం : ఎంపిడివో

**అక్కన్నపేట, జూలై 2, ప్రభాతవార్త :** ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలుగా గత ఐదేళ్ళు ప్రజలకు సేవలందించిన తమ సేవలను మరచిపోలేమని మండల ప్రజా పరిషత్ అధికారి బానోతు జయరాం నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పధవికాలం పూర్తి చేసుకుంటున్న ఎంపిపి మాలోతు లక్ష్మీభీలునాయక్, జడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్‌లతో పాటు ఆయా గ్రామాల ఎంపిటిసిలను తమ సిబ్బందితో కలసి శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఐదేళ్ళ కాలంలో వారు ప్రజల మధ్య ఉంటూ సమస్యలు పరిష్కరించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో సైతం ఈ ప్రజా ప్రతినిధులు మరిన్ని పధవులు పొంది వారి సేవలు ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపిటిసిలతో పాటు మండలానికి చెందిన తాజా మాజీ సర్పంచ్‌లు, కార్యదర్శులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సేవ ముఖ్యం

**బెజ్జంకి, జూలై 2, ప్రభాతవార్త :** పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సేవ ముఖ్యమని పదవులు తాత్కాలికమైన కానీ ప్రజా సేవ శాశ్వతమైనదని జడ్పిటిసి సభ్యులు కనగండ్ల కవిత, ఎంపిటిసి కొలిపాక రాజులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని స్వంత గ్రామమైన దాచారంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో జడ్పిటిసి, ఎంపిటిసిల పదవి విరమణ సందర ్భంగా ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండల అభివృద్ధిలో మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, నాయకులు, గ్రామాల సర్పంచ్‌ల సహకారం తో తమ వంతు బాధ్యతగా మండల అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపార. భవిష్యత్‌లో ప్రజాసేవలో అందుబాటులో ఉంటామన్నారు. ఎంపిటిసి కొలి పాక రాజు మాట్లాడారు. అనంతరం జడ్పిటిసి, ఎంపిటిసిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి సురేష్, ఎఎన్ఎం వినోద, అశా వర్కర్లు సంధ్య, రేణుక, అంగన్‌వాడి టీచర్లు స్వరూప, పుష్ప, పద్మ, అయాలు రాజవ్వ, పులవ్వ, మహిళా సంఘం వీవోలు స్రవంతి, సరోజన. మహిళా సంఘం అధ్యక్షురాలు మాతంగి రేణుక, కారోబార్ రాజు, సిబ్బంది కనకవ్వ, అంజయ్య, బిక్షపతి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ అమ్మవారికి రూ.8.04 లక్షల ఆదాయం



కొండపోచమ్మ వద్ద హుండీ లెక్కిస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, జూలై 2 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్‌నర్సాపూర్ సమీపంలో వెలసిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయ హుండీని మంగళవారం ఈఓ మోహన్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, స్థానిక నాయకులు, భక్తుల ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 86 రోజులుగా అమ్మవారికి దర్శించుకొని భక్తులు సమర్పించిన హుండీ కానుకలు లెక్కించగా రూ.8 లక్షల 4,353 రూపాయలు ఆదాయం వచ్చిందని, ఇట్టి నగదును అమ్మవారి బ్యాంకు ఖాతాలో జమచేసి ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కొండపోచమ్మ అమ్మవారు భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లిగా విరాజిల్లుతుందని, భక్తులు అమ్మవారిని దర్శించుకొని ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గర్నెపల్లి రజితరమేష్, సిబ్బంది వెంకట్‌రెడ్డి, కనకయ్య, అంజయ్య, హరిబాబు, సుధాకర్, ఆలయ పూజారులు గోవర్ధన్, తిరుపతి, లక్ష్మణ్, కనకయ్య, పోలీస్ సిబ్బంది రాజిరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఐదేళ్లలో అభివృద్ధి పథంలో పటాన్‌చెరు మండలం

### పటాన్‌చెరు ఎంపిపి సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, జూలై 2, ప్రభాతవార్త:** ఐదేళ్ళ పదవికాలంలో పటాన్‌చెరు మండలాన్ని అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేశానని ఎంపీపీ సుష్మాశ్రీ అన్నారు. మంగళవారం పటాన్‌చెరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుష్మాశ్రీరెడ్డి అధ్యక్షతన ఎంపీటీసీలకు ఏర్పాటు చేసిన ఆత్మీయ విడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు జడ్పీటీసీ సుప్రజ వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుష్మాశ్రీరెడ్డి మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జడ్పీటీసీ సుప్రజారెడ్డి మాట్లాడుతూ లక్షల్లో జీతాలిచ్చే కార్పొరేట్ ఉద్యోగాన్ని వదులుకొని పదివేల వేతనం ఉన్న జడ్పీటీసీకి పోటీ చేసి రాజకీయ అరంగేట్రం చేసి ప్రజా సేవ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం జడ్పీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, పటాన్‌చెరు సుప్రజ వెంకట్‌రెడ్డి, అమీన్‌పూర్ జడ్పీటీసీ గంగుల సుధాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు సిధు, ఆధర్శ్‌రెడ్డి, పుష్పనగేష్‌తో పాటు ఎంపీటీసీలను తాజా మాజీ సర్పంచ్‌లను ఎంపీపీ సుష్మాశ్రీ రెడ్డి శాలువాతో సన్మానించి బుద్ధుని విగ్రహాన్ని అందచేశారు. అనంతరం ప్రజాప్రతినిధులంతా కలిసి ఎంపీపీ సుష్మాశ్రీ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలి

**బెజ్జంకి, జూలై 2, ప్రభాతవార్త :** నిరుద్యోగ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి బిజెవైఎం మండల అధ్యక్షులు తూముల రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌యాదవ్ మాట్లాడుతూ గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో 1:100 ప్రకారం క్వాలిపై చేయాలని గ్రూప్2, గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలన్నారు. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలన్నారు. ప్రస్తుత డీఎస్సీ పరీక్షను వాయిదా వేసి నూతన తేదీలను ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అనిల్‌రావు, రవి, రవికుమార్, భాస్కర్‌రెడ్డి, వీరేశం, రాజు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం

**వెల్దుర్తి, జూలై 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు ప్రభుత్వం బదిలీలు చేపట్టడంతో కొంత మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఉన్నత పాఠశాలకు చెందిన పీఈడీ ప్రతాప్‌సింగ్ రాథోడ్, ఉపాధ్యాయులు అక్బర్, యాదయ్య, జాని, సాయిరాం, బాలరాజు, భిక్షపతి, బ్రహ్మ, లత, భవాని, కనకలక్ష్మీ, సరిత, గోపాల్, సింహాచలం, నవీన్‌లు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా వారికి ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు. ఇప్పటి వరకు విద్యా బోధనలు నిర్వహించిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడంతో విద్యార్థులు కన్నీరు పెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వ పతనం తప్పదు

### -బిజెవైఎం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

**గజ్వేల్, జూలై 2 (ప్రభాతవార్త):** నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిననాటి నుంచి నేటివరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యమని బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం బిజెవైఎం గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మెతుకు కరుణాకర్, మండల అధ్యక్షుడు సాయికిరణ్ ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యలపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్‌ప్రభుత్వంలో నిరుద్యోగులకు మొండి చేయి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందన్నారు. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బిజెవైఎం కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తుందని, అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుందని అన్నారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కోశాధికారి ఆర్.కె. యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్, నాయ కులు మహేష్, మన్నె శేఖర్, నాయిని సందీప్, మైస విజయ్, వెంకట్‌రెడ్డి, కుమార్‌గౌడ్, కృష్ణాగౌడ్, అరవింద్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్



మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉద్యోగాలు ఇప్పిసానని డబ్బులు తీసుకొని నమ్మించి మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు అడిషన్ డీసీపీ ఎస్. మల్లారెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ మధు, టౌన్ సీఐ లక్ష్మీబాబులతో కలిసి మాట్లాడారు. దుబ్బాక మండలం తిమ్మాపూర్‌కు చెందిన జోరవంతల సత్యనారాయణ(50) ప్రస్తుత నివాసం హైదారాబాద్ అల్వాలలో నివాసముంటున్నారని తెలిపారు. సత్యనారాయణ యాంటీ కర్షన్ ఇంటలిజెన్స్ కమిటీ జనరల్ సెక్రటరీ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ గవర్నమెంటు అఫ్ ఇండియా, ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర జనరల్ కార్యదర్శిగా పని చేసినట్లు పరిచాయలు చేసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు కావాలంటే ఇప్పిస్తానని సిద్దిపేట పట్టణంలో సీతారాంనగర్ లక్ష్మణ్ టీచర్ ఇంట్లో అఫీస్ ఓపెన్ చేసినట్లు తెలిపారు. వరప్రసాద్ తదితరులను నమ్మించి ఉద్యోగాలు ఇప్పిసానని చెబుతూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. సత్యనారాయణ మాటలు నమ్మి వరప్రసాద్ రూ. 4,15వేలు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే అశోక్ 1,50,000 ఇచ్చినట్లు తెలిపారు. డబ్బులు ఇచ్చిన వరప్రసాద్ ఉద్యోగం కోసం అరా తీయగా డబ్బులు అడిగితే చంపేస్తానని బెదిరించినట్లు వివరించారు. వరప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపి సత్యనారాయణకు అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితునికి ఎవరైనా డబ్బులు ఇచ్చి మోసపోయిన వారు ఉంటే సిద్దిపేట వన్ టౌన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పే వారిని నమ్మొద్దన్నారు. సమావేశంలో ఎస్ఐ నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

**చిన్నశంకరంపేట, జూలై 2, ప్రభాతవార్త:** ఉద్యోగులకు పదవీ విరమణ తప్పని సరి అని నీటి పారుదల డీఈ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చిన్నశంకరంపేటలోని నీటిపారుదల శాఖలో విధులు నిర్వహిస్తున్న కామారం గ్రామానికి చెందిన సత్తయ్య మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా నీటి పారుదల డీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ ప్రదీప్‌రెడ్డి, ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్, సిబ్బంది ఈశ్వరయ్య, లక్ష్మణ్‌లు, సత్తయ్య, యాదమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు.

## నిరుద్యోగుల సమస్యలు తీర్చాలి....

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 2, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలు తీర్చాలని భారతీయ యువ మోర్చా (బిజెవైఎం) పట్టణ అధ్యక్షుడు పోచమ్మల కన్నయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీళ్ల, నిధులు, నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డనాటి నుండి నేటివరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామిలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని దుయ్యబట్టారు. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బిజెవైఎం కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తూ, నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని పేర్కొన్నారు. ఈ విషయాలను జిల్లా కలెక్టర్‌కు తహశీల్దార్ ద్వారా తెలిపేందుకు విన్నవిస్తున్నామని అన్నారు. వినతిపత్రంలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో 1:100 ప్రకారం క్వాలిపై చేయాలని, గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లలో అధనంగా పోస్టులను పెంచాలని, 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్టుపోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలని, అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కేటాయించాలని, పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయంచేస్తున్న జిఓ.నం.46ను వెంటనే రద్దు చేయాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలనే పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ రజికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షులు ప్రశాంత్, బిజెపి పట్టణ అధ్యక్షులు దమ్మయ్యగారి భానుచందర్, రాష్ట్ర నాయకులు నవాత్ రాజేంద్రప్రసాద్, బూత్ అధ్యక్షులు బాసం అనిల్, నాయకులు దువ్వెన్నపల్లి నాగరాజు పాల్గొన్నారు.

### కస్మాన్‌కుంటను అమ్ముకున్న

## "దొంగ దొర" ఎవరో చట్టమే తేలుస్తుంది : మాజీ సర్పంచ్

**రామాయంపేట, జూలై 2, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కస్మాన్‌కుంటను అమ్ముకున్న వ్యక్తులు ఎవరో చట్టమే బయట పెడుతుందని, అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకుంటే మధ్యలో ఉన్నవారికి బాద ఎందుకో అర్థం కావడం లేదని రామాయంపేట మాజీ సర్పంచ్ పల్లె రామచంద్రగౌడ్ తెలిపారు. పట్టణంలో ఉన్న ప్రభుత్వ భూములు, కుంటలు కబ్జాకు గురవుతున్నాయని, ఈ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తాము తహశీల్దార్‌ఉ వినతిపత్రం సమర్పిస్తే...కొంతమంది వ్యక్తులకు మింగుడు పడడం లేదన్నారు. మెదక్ నియోజకవర్గంలో ఒక ప్రజా ప్రతినిధి సహకారంతో దర్జాగా కస్మానుకుంటను అమ్ముకున్న "దొంగ దొర"లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తే మీకేం అభ్యంతరమని ఆయన ప్రశ్నించారు. ఎవరైనా అక్రమంగా లబ్ది పొందితే వారి గురించి మాట్లాడండి...ఎవరు లబ్ది పొందారో వారికి లేని బాధ మీకు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు, కుంటలు కబ్జాకు గురవుతుంటే, ఈవిషయంలో చట్టపరంగా చర్యలు తీసుకొని, దానిపై పూర్తి విచారణ చేయాలని అడుగుతున్నామని రామచంద్రగౌడ్ వివరించారు. చట్టం దాని పని అది చేసుకొని పోతుందని, కస్మాన్‌కుంట విషయంలో లబ్ది పొందిన వాళ్లు మాట్లాడక, ఇతర వ్యక్తులతో మాట్లాడిస్తున్నారని తెలిపారు. కస్మానుకుంటను అమ్ముకున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని మరోమారు ఆయన డిమాండ్ చేశారు.

### ప్రభుత్వ భూములను, కుంటలను

## కబ్జా చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి

**రామాయంపేట, జూలై 2, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణ పరిధిలో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ భూములను, కుంటలను, చెరువులను పూడ్చి కబ్జా చేస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రామాయంపేట మాజీ సర్పంచ్, టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్థానిక తహశాల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో ఉన్న కస్మానికుంట, తోడేలు కుంటలను పూర్తిగా ధ్వంసం చేసి, పెద్ద పెద్ద భవనాలను నిర్మించారని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను, కుంటలను ఆక్రమించుకొంని అక్రమంగా పూడ్చివేస్తున్న సదరు వ్యక్తులపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను, కుంటలను కబ్జా నుండి కాపాడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకుగారి శ్రీధర్‌రెడ్డి, శీలం శ్రీనివాస్‌రెడ్డి, పిట్ల ప్రకాశ్, శీలం వెంకట్‌రెడ్డి, దేవుని నరసింహులు పాల్గొన్నారు.

### రామాయంపేటలో మట్టి అక్రమ తరలింపుపై

## చర్యలు తీసుకోవాలి : భానుచందర్

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 2, ప్రభాతవార్త :** కొన్ని రోజులుగా జరుగుతున్న అక్రమమట్టి తరలింపుపై చర్యలుతీసుకోవాలిన భారతీయ జనతా పార్టీ (బిజెపి) రామాయంపేట పట్టణ అధ్యక్షులు దమ్మయ్యగారి భానుచందర్ స్థానిక తహశీల్దార్‌ను కోరారు. మంగళవారం అక్రమమట్టి తరలింపు విషయంపై తహశీల్దార్ రజినికుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొన్ని రోజులుగా విచ్చలవిడిగా మట్టి దందా నడుస్తున్నదని అన్నారు. ఈవిషయంలో తాము వారిని అడిగితే తహశీల్దార్ అనుమతి తోనే మట్టి కొట్టుచున్నామని చెబుతున్నారన్నారు. దానికి ట్రాక్టర్‌కు 100 రూపాయలు తహశీల్దార్ కార్యాలయంకు చెల్లిస్తున్నట్లు మట్టి వ్యాపారులు తెలిపారన్నారు. వ్యవసాయానికి వాడాల్సి న చెరువుమట్టిని వ్యవసాయ భూమిలో ఫ్లాటింగ్ నిమిత్తం వేల కొద్ది ట్రాక్టర్ల మట్టిని తరలించి, అట్టి భూమిని చదును చేసారన్నారు. ఇది రామాయంపేట పెద్దమ్మ గుడివద్ద వ్యవసాయ భూమిని ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేసి అట్టి భూమిలో వేలకొద్ది ట్రాక్టర్ల మట్టి నింపినారని తెలిపారు. ఈ ట్రాక్టర్‌లు యదేచ్ఛగా పట్టణం నడిబొడ్డు నుండి తరలిస్తున్న తహశీల్దార్‌గాని, రెవెన్యూ అధికారులు గాని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇట్టి మట్టి తరలింపుకు తహశీల్దార్‌గా తమరు అనుమతి ఇచ్చారా...? లేక ఎవరి ప్రోద్భలంతో మట్టి దందా నడుస్తున్నదని వారు ప్రశ్నించారు. రెండు రోజుల కింద మల్లె చెరువునుండి వ్యవసాయదారుని పేరుతో వందల కొద్ది ట్రాక్టర్ల మట్టిని వ్యవసాయ భూమిలో పోసినారని, దీనిపై తమరు విచారణ జరిపి అక్రమ మట్టి దందాను నివారించి, మట్టి తరలించిన ట్రాక్టర్లను, మరియు జెసిబిలను వాల్టా చట్టం 2002 క్రింద కేసు నమోదు చేయాలని బిజెపి పార్టీ తరపున కోరుచున్నామని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నవాత్ రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాగుల ఎల్లం, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్, బిజెవైఎం పట్టణ అధ్యక్షులు పోచమ్మల కన్నయ్య, బూత్ అధ్యక్షుడు నాగరాజు, అనిల్ పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు నీటి శుద్ధి యంత్రం వితరణ

**బెజ్జంకి, జూలై 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన నూనె లక్ష్మణ్ తండ్రి నూనె పెద్ద రాజయ్య జ్ఞాపకార్థం మంగళవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం తాగునీటి శుద్ధి యంత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గూడెల్లి శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

### -గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జులై 2 (ప్రభాతవార్త):** దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఏకైక నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అని గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామానికి చెందిన ఉబ్బని అశోక్ గత కొన్ని రోజుల క్రితం నీటిలో మునిగి మృతిచెందడం జరిగింది. మృతునికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున ప్రమాద బీమా మంజూరైన రూ.2 లక్షల చెక్కును మృతుని భార్య ఉబ్బని పోచవ్వకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో సుమారు 350 మంది పైచిలుకు కార్యకర్తలకు ప్రమాద బీమా అందజేసినట్లు తెలిపారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో నెం.1గా ఉంచారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలు పూర్తయినా ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని, అబద్ధపు హామీలతో, అసత్య ప్రచారాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 40వేల కోట్ల అప్పు చేసిందని, ఈ 40 వేల కోట్లను ఏ సంక్షేమ పథకానికి ఖర్చు పెట్టారని అన్నారు. రాష్ట్రంలో రైతులు మందు డబ్బాలు చేతపట్టి వీడియోలు చిత్రీకరించి రైతులు నిరసన తెలిపినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి రావడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కోమటిబండ మాజీ సర్పంచ్ తూం శేఖర్, మాజీ జెడ్‌పిటిసి బొల్లారం ఎల్లయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రావికంటి చంద్రశేఖర్‌గుప్త, గొడుగు స్వామి, పాల రమేష్‌గౌడ్, అహ్మద్, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**గజ్వేల్ టౌన్, జులై 2 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయంలో మంగళవారం లయన్స్‌క్లబ్ ప్రజ్ఞ నోముల మహేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బెల్డ సంతోష్‌ను సన్మానించారు. అనంతరం దేవాలయం ఆవరణలో పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కైలాస ప్రశాంత్, గంగిశెట్టి ఉమేష్, సూర్యారావు, సిద్ధి రామచంద్రం, గంద సంతోష్, దొంతుల యాదగిరి, కొత్తపల్లి ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం : ప్రతాప్‌రెడ్డి

**కొండపాక, జూలై 2, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం దుద్దెడకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త జక్కుల అనిల్ భార్య మమతకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సభ్యత్వం కలిగి ఉంది. అమె గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సందర్భంగా అయన మమతకు రూ॥ 2 లక్షల పార్టీ ప్రమాద బీమా చెక్కును మృతురాలి భర్త అనిల్ అందించారు. అనంతరం అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రజల కోసం ప్రవేశ పెట్టిన పథకాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏ పార్టీలోలేని విధంగా బిఆర్ఎస్‌లో కార్యకర్తలకు ప్రమాధ బీమా కల్పించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు నూనె కుమార్, రాధకిషన్‌రెడ్డి, ర్యాగల దుర్గయ్య, అనంతుల ప్రశాంత్, రాంమోహన్, మల్లమారి రవీందర్, పెద్దంకుల శ్రీనివాస్, ఎల్లం, లక్ష్మారెడ్డి, కోడెల మల్లేశం, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న ప్రభాకర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో రీసెర్స్ అఫ్ ఎక్స్పరిమెంట్ ఇన్వెస్టిగేషన్ క్యారెక్టర్జషన్ అండ్ బయోలాజికల్ అప్లికేషన్స్ అఫ్ కుమారిన్ అనే అంశంపై చేసిన పరిశోధనకు సిద్దిపేట అర్బన మండలం పొన్నాల గ్రామానికి చెందిన కానుగంటి ప్రభాకర్ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ స ందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజస్థాన్‌లోని సన్రైజ్ విశ్వవిద్యాలయంలో ప్రొ॥ డాక్టర్ దేవేష్‌కుమార్ పర్యవేక్షణలో అర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో పిహెచ్‌డి పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్నట్లు తెలిపారు. ప్రభాకర్ డాక్టరేట్ పొందడంతో సహచర ఉద్యోగులు, గ్రామస్తులు, కుటుంబీకులు అభినందనలు తెలిపారు.

## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**కొండపాక, జూలై 2, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటు మంగళవారం రాష్ట్ర బిజెవైఎం శాఖ ఇచ్చిన పిలుపు మేరకు కుకునూరుపల్లి, కొండపాక మండల కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డికి, కొండపాక తహసీల్దార్ దిలిఫ్‌నాయక్‌కు వినతి పత్రాలు అందించారు. అనంతరం పార్లమెంట్‌లో హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటు కాంగ్రెస్ పార్టీ ఎంపి రాహుల్ గాంధీ దిష్టి బోమ్మను కుకునూరుపల్లి బస్టాండ్ వద్ద, కొండపాక మండల కేంద్రంలో దగ్ధం చేసి, రాహుల్ గాంధీ హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగిడి మోహన్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్, తాళ్లపల్లి ప్రవీణ్‌గౌడ్, నీల సత్యం, గౌరారం క్రిష్ణ, సదానందగౌడ్, నాగరాజు, గుర్రాల స్వామి, కొంతం లింగం, బోనగిరి చందు, శేఖర్, అఖిల్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

**చిన్నశంకరంపేట, జూలై 2, ప్రభాతవార్త:** బదలిలను కాగితాలకు పరిమితం చేసినప్పుడు బదలీల ప్రక్రియ ఎందుకు చేపటినట్టు అని ఎస్టీయూ అసోసియేట్ చైర్మన్ శివప్రసాద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ బదలి అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బదిలిలను కాగితాలకు పరిమితంచేసి, ఎస్జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయకపోవడం తగదన్నారు. డీఎస్సీ పూర్తి కావాలంటే ఏడాది పైనే ఉంటుందని, అప్పటివరకు పాత పాఠశాలలోనే పనిచేయాల్సి వచ్చినప్పుడు బదిలీల ప్రక్రియ ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వం అవసరం ఉన్న చోట విద్యావాలింటిర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, పీఆర్టీయూ అధ్యక్షుడు హరిబాబు, టీపీటీఎఫ్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్జీటీయూ నాయకులు ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## జయప్రకాశ్‌రెడ్డికి పిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలి

### -గుప్త కాశీలో పూజలు చేసిన శివలింగం స్వామి

**సదాశివపేట, జూలై 2, ప్రభాతవార్త:** సంగారెడ్డి మాజీ శాసన సభ్యులు తూర్పు జయప్రకాశ్‌రెడ్డికి (జగ్గారెడ్డి) పిసిసి అధ్యక్ష పదవి కేటాయించాలని మామాడి రాజు, తూర్పు జయప్రకాశ్‌రెడ్డి(టీజెఆర్) యువసేన గోల్డ్‌లు వినతి చేశారు. టిజెర్ యువసేన గోల్డ్ కుటుంబ సభ్యులు ఉత్తరాఖండ్‌లోని చార్ధామ్ యాత్ర ప్రారంభించారు. కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రిచ బద్రీనాథ్, ఉత్తరకాశిగుప్త కాశిలను భార్యభర్తలు వాహనాలు, మూగజీవాలు ఎక్కకుండా పాదయాత్రగా చేరుకుని జయప్రకాశ్‌రెడ్డికి పిసిసి పదవి దక్కేలా ఆశీర్వదించాలని ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## హనుమాన్ దేవాలయంలో ఘనంగా వార్షికోత్సవాలు

**వెల్దుర్తి, జూలై 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీహనుమాన్ దేవాలయంలో వార్షికోత్స వ వేడుకలను మాజీ సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. వార్షికోత్సవం పురస్కరించుకొని గణపతిపూజ, అఖండ దీపారాధన, పుణ్యాహవచనం, స్వామివారికి అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. పూలమాలలు, పట్టు వస్త్రాలతో స్వామివారిని అలంకరించి దూపదీప నైవేద్యాలు సమర్పించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

## శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య క్షేత్రంలో విశేష పూజలు

**వర్గల్, జులై 2 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలోని శ్రీవిద్యాధరి క్షేత్రంలో గల శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య క్షేత్రంలో మంగళవారం కృత్తికా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సతీసమేతులైన శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, లక్ష పుష్పార్చనలు ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో కృత్తికా నక్షత్ర పూజలు నిర్వహించగా విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## జడ్‌పిటిసిని సన్మానించిన ఎమ్మెల్యే

**అల్లాదుర్గం, జులై 2, ప్రభాతవార్త:** అల్లాదుర్గం జడ్పీటిసి సభ్యులు సౌందర్యను ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ర్యాకల హేమలత గౌడ్‌లు మంగళవారం ఘనంగా సన్మానించారు. జడ్పీటిసి సభ్యులు తన 5 ఏండ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. జడ్పీటిసి తన పదవి కాలంలో చేసిన అభివృద్ధిని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. పదవీ కాలంలో అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో పార్టీలకు అతీతంగా గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధికి సహకారించిన అందరికి జడ్పీటిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆయా శాఖల అధికారులు, నాయకులు ఉన్నారు.

## భక్తులపై దాడి చేసిన నిందితుల అరెస్టు

**కొమురవెల్లి, జూలై 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శనివారం రాత్రి మద్యంమత్తులో భక్తులపై దాడిచేసిన నిందితులను అరెస్టు చేసినట్లు చేర్యాల సీఐ శీను తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ రాజుగౌడ్‌తో కలిసి అయన మాట్లాడారు. భక్తులపై దాడి చేసిన సంఘటనలో కొమురవెల్లికి చెందిన దేశెట్టి వినయ్, సార్ల నవీన్, పేర్ని శివమణి, పందుగ పవన్, రంగు రాజు, చీర్ల శ్రీకాంత్, దేశెట్టి నవీన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితులు ఉపయోగించిన టాటా ఏసీ వాహనం, ఐరన్ రాడ్ కర్రలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గతంలో నిందితులపై రాష్ డ్రైవింగ్, అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదు ఉన్నాయని తెలిపారు. నిందితులపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్నారు. దేవాలయ అవరణలో ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామన్నారు. భక్తుల ఎవరూ భయపడొద్దన్నారు. సమావేశంలో ఎస్ఐ రామ్మూర్తి, హెడ్ కానిస్టేబుల్ బాబుగౌడ్, కానిస్టేబుల్ తిరుపతి, లడ్డు బాబు తదితరులు ఉన్నారు.





వివరాలను వెల్లడిస్తున్న సీఐ శీను

# 4న రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు బంద్



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్

**నర్సాపూర్ జూలై 2. ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా నీట్ సమస్యతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు చిక్కులో పడిందని వారు ఆవేదన చెందుతుంటే ప్రధాన మంత్రి స్పందించకపోవడం సిగ్గు చేటని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లో ఆయన మాట్లాడుతూ భారత దేశ ప్రజలు మూడవ సారి ప్రధానమంత్రిగా ఎన్నుకుంటే ప్రజా సమస్యలను పట్టించుకోరని విద్యార్థులను చిన్నచూపు చూడటం బాధాకరమన్నారు. వైద్య విద్యలో ఇంత పెద్ద అవినీతి జరుగడంలో అధికారుల పాత్ర ఉందని వారిపై కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు. అంతేగాక సిబిసిఐడితో విచారణ జరిపించాలన్నారు. సుప్రీం కోర్టు పరిధిలో నీట్ పరీక్షా అవకతవకలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ నీట్ విద్యార్థులపై స్పందించకపోవడం విచారకరమన్నారు. 10 వ తరగతి పరీక్షా పత్రం లీకేజీ అయినప్పుడు బండి సంజయ్ లక్ష రూపాయిలను డిమాండ్ చేశారని కాగా ప్రస్తుతం దేశంలో నీట్ విద్యార్థుల సమస్యలు వినపడుతున్న సోయిలేనట్లు వ్యవహరిస్తున్న బండి సంజయ్‌కి విద్యార్థులు తగిన బుగ్గిచెబుతారన్నారు. నీట్ విద్యార్థుల సమస్యలకు బాధ్యత వహిస్తు కంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు నీట్ పరీక్షా మళ్ళి నిర్వహించాలన్నారు. ఎన్‌టిఏను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు నష్టపోయిన విద్యార్థులకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. నీట్ పరీక్షా లీకేజీ పై నిరసనవ్యక్తం చేస్తు ఈ నెల 4 న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలను బంద్ చేస్తున్నామని ఇందుకు యాజమా న్యాలు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్, నర్సాపూర్ డివిజన్ నాయకులు మహేందర్, రాజు, కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రారంభోత్సవానికి సిద్ధమైన పాఠశాల భవనం

## విద్యార్థులకు తీరనున్న గదుల కొరత

**సిరిపురంలో రూ. 42 లక్షలతో నిర్మించిన స్వచ్ఛంద సంస్థ**

**హత్నూర, జూలై 2, ప్రభాతవార్త:** హత్నూర మండలం సిరిపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తరగతి గదుల కొరత ఎట్టకేలకు తొలగిపోనుంది. ఓసాట్(వన్ స్కూల్ ఎట్ ఏ టైమ్) అనే స్వచ్ఛంద సంస్థ రూ. 42 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తయింది. ఈ గదులను బుధవారం ప్రారంభించి, పాఠశాలకు అప్పగించనున్నారు. స్వచ్ఛంద సంస్థ ఆదనపు గదుల నిర్మాణానికి ముందు కొచ్చి పూర్తిచేయడంపట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూన్నారు. మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పూర్తయిన గదులను గ్రామస్థుల సమక్షంలో ప్రారంభించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఒకేనమూన గదుల నిర్మాణం చేపడుతున్నామని ఇప్పటివరకు 93 ప్రాజెక్టులు పూర్తిచేశామని, 60లక్షలతో సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో ఆదనపు గదుల నిర్మాణం జరుగుతుందని అన్నారు.

## ఘనంగా ఎంపిపి ఆత్మీయ వీడ్కోలు సభ


ఎంపిపి ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభలో పాల్గొన్న కార్పొరేటర్లు

**రామచంద్రాపురం, జూలై 2,ప్రభాతవార్త:** పటాన్‌చెరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి అధ్యక్షులు సుష్మా వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు సుప్రజా వెంకట్‌రెడ్డిలకు ఆత్మీయ వీడ్కోలు సభను నిర్వహించారు. 5 సంవత్సరాలు ప్రజా సేవకు బాధ్యతలు నిర్వహించిన ఎంపిపి, జడ్పీటిసి సభ్యులను భారతినగర్, రామచంద్రాపురం కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, బూరుగడ్డ పుష్పనగేష్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా అభివృద్ధి చేశాం : ఎంపిపి


ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంపిడిఓ

**జహీరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** పదేళ్ల పదవీ కాలంలో పార్టీలకు అతీతంగా అధికారుల, సభ్యుల సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎంపిపి అధ్యక్షులు ఎస్.గిరిధర్‌రెడ్డి అన్నారు. బుధవారంతో ఎంపిపి, జడ్పీటిసి, ఎంపిటిసిల పదవీకాలం ముగియనుండటంతో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఎంపిపి గిరిధర్‌రెడ్డి, జడ్పీటిసి నాగిశెట్టి రాథోడ్, వైస్ ఎంపిపి వి.రాములు, ఎంపిటిసి సభ్యులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ప్రజా ప్రతినిధులు చేసిన అభివృద్ధిని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిఓ మహేశ్వర్‌రావు, ఆయా శాఖల అధికారులు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పంచాయతీ కార్యాలయం ప్రారంభం

**-హాజరుకానున్న ఎంపి, ఎమ్మెల్యే**


ప్రారంభోత్సవానికి సిద్ధంగా అత్నూర్ గ్రామ పంచాయతీ భవనం

**న్యాల్‌కల్, జూలై 2, ప్రభాతవార్త:** మండలంలోని అత్నూర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఈ నెల 3వ తేదీన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి వేర్వేరు ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులు పంచాయితీ భవనాన్ని ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు సూచించారు.

## నేడు టేక్మాల్‌లో మండల సర్వసభ్య సమావేశం

టేక్మాల్, జూలై 2 , ప్రభాతవార్త: ఈనెల 3వ తేదిన టేక్మాల్‌లో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించన్నుట్లు ఎంపిడిఓ రియాజొద్దిన్ పెర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మంధిరంలో నిర్వహించు మండల సభకు ఎంపిపి అధ్యక్షురాలు చింత స్వప్న అధ్యక్షత వహిస్తారన్నారు. ఈ సమావేశానికి ఎంపిటీసీలు, అధికారులు సకకాలంలో హజరు కావాలన్నారు.

## పిచ్చి మొక్కల తొలగింపు

**నారాయణఖేడ్, జూలై 2 ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలో గల ఆర్టీసీ డిపో ఆవరణలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు పిచ్చిమొక్కలతో నిండి పోయింది. డిపోలోకి వచ్చే బస్సు రాకపోకలకు పిచ్చి మొక్కలతో పాటు ముళ్లపొదలు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పేరుకుపోవడంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంఛార్జి పాండు స్థానిక ట్రాన్స్‌కో సిబ్బందికి సమాచారం అందించారు. అందుకు విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి లైన్ మేన్ నిరంజన్ సిబ్బందితో (టాన్స్‌ఫార్మర్ చుట్టు ఉన్న పిచ్చిమొక్కలు ముళ్లపొదలను తొలగింపజేశారు.డిపో మేనేజర్ మల్లేశయ్య, ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్‌సెల్ ఇంఛార్జి పాండు విద్యుత్‌శాఖ అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.


ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ట్రాన్స్‌కో సిబ్బంది

# తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు

**మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**అమీన్‌పూర్, జూలై 2 ప్రభాతవార్త:** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీకి మంచినీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో హెచ్ఎండబ్ల్యాఎస్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన విధంగా ప్రతి కాలనీకి మంచి నీటిని విడుదల చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో ఐదు భారీ రిజర్వాయర్లు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని తెలిపారు. నూతన కాలనీలకు సైతం మంచినీటిని అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, ఆర్వో వెంకట్రామయ్య, హెచ్ఎండబ్ల్యూఎస్ జీఎం నారాయణ, ఏఈ అమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తుమ్మల పాండురంగారెడ్డి

**ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత...**

**అమీన్‌పూర్, జూలై 2 ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు.అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్దచెరువు కట్టపైగల శ్రీసాయిబాబా దేవాలయంలో 21 రోజుల సాయిబాబా మాల దీక్షను ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాలరాజు, బీఆర్ఎస్ యువసేన యువ నాయకులు తుమ్మల రుష్వంత్‌రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


రాహుల్ గాంధీ వాఖ్యలకు నిరసనగా ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు

## రాహుల్ గాంధీ వాఖ్యలకు నిరసనగా బిజెపి ధర్నా

**జహీరాబాద్, జూలై 2, ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో హిందువులపై చేసిన వాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ నాయకులు మంగళవారం పట్టణంలోని జాతీయ రహదారిపై బిజెపి జహీరాబాద్ అసెంబ్లి కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పట్టణంలోని ఆనంద్ భవన్ నుంచి బస్టాండు వరకు ర్యాలి నిర్వహించి బస్టాండు వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్నాథ్ మాట్లాడుతూ హిందువుల మనోబావాలు దెబ్బతినేలా హిందూ దేవి దేవతలను అవమానిస్తూ సాక్షాత్తు పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. రాహులన గాంధీ ఎంపి సభ్యత్వాన్ని తొలగించాలని డిమాండ్‌చేశారు. రాహుల్ గాంధీ హిందువులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్ పాటిల్, సుధీర్ బండారి, శ్రీనివాస్ గౌడ్, బక్కయ్యగుప్త, శ్రీనివాస్‌గుప్త, కిష్టన్న, జనార్దన్‌రెడ్డి, విశ్వనాథ్ స్వామి, వైద్యనాథ్, ఓంకార్ యాదవ్, శ్రీకాంత్, బంటు విశ్వనాథ్, ఎంజి దుర్గయ్య, కృష్ణారెడ్డి, జయ కృష్ణ, పూల సంతోష్, సోమ అనిల్, నరేష్, బండి వెంకట్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కస్తుర్బాగాంధీ పాఠశాలను తనిఖీ చేసిన జెసిడిఓ

**టేక్మాల్, జూలై 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కస్తుర్బాగాంధీ పాఠశాలను మంగళవారం జనరల్ కో ఆర్డినేటర్ (జెసిడిఓ) సుకన్య ఆకస్మిక తనిఖీ చేశారు. కస్తూర్బాలో విద్యార్థులకు వడ్డించే ఆహారం నాణ్యతగా ఉండాలన్నారు. గుడ్లు బాగ లేక పోవడంతో తిరిగి పంపడం జరుగుతొందన్నారు. కూరగాయలు కుళ్లి పోయాయని వాటిని తీసేసి విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. టేక్మాల్ కస్తూర్బా పాఠశాలలో మరమ్మత్తుల కారణంగా గత తరగతులు ఆలస్యంగా మొదలు పెట్టారని ఆ అధికారి దృష్టికి తీసుకురావడంతో అది వాస్తవమేనన్నారు. మౌళిక సదుపాయాలు లేకపోవడంతో ఆలస్యంగా ప్రారంభించినట్లు చెప్పారు.కస్తూర్బా యస్ఓ విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తూ తొటి ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని అధికారి దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె స్పందిస్తు విధుల పట్ల నిర్లక్ష్య వహిస్తే వేటు తప్పదని ఎవరి డ్యూటీ వాళ్లు సక్రమంగా చేసుకోవాలన్నారు. టేక్మాల్ యస్ఓ సెలవులో ఉన్నట్లు చెబుతు మాటదాట వేశారు. కస్తూర్బాలో వహిస్తున్న నిర్లక్ష్యంపై జిల్లా స్థాయి అధికారులు నిఘా పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కొరుతున్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన జనరల్ మేనేజర్

**జహీరాబాద్, జూలై 2, ప్రభాతవార్త:** మండలంలోని అల్గోల్ మైనార్టీ గురుకుల పాఠశాలను మంగళవారం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ జుబేదాబేగం మేనేజర్ జనార్ధన్‌రెడ్డి, సంగారెడ్డి డియమ్‌డబ్లూఓ వేపుజ, కమిషన్ సభ్యులతో కలిసి సందర్శించారు. పాఠశాల క్యాంపస్‌లో గల కామన్ సర్వీస్ కేంద్రాన్ని పరిశీలించి ప్రభుత్వ శిక్షణ కార్యాక్రమాల ఏర్పాట్లపై సభ్యులతో చర్చించారు. కళాశాల పనితీరు, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె రాములు, కేయస్ జమీల్, డిప్యూటీ వార్డెన్ సమీయుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు రాజీనామా.. కాంగ్రెస్‌లో చేరిక


కాంగ్రెస్‌లో చేరుతున్న దృశ్యం

**కొమురవెల్లి, జూలై 2, ప్రభాతవార్త :** జనగాం డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. అగస్టు 15లోపు రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాదేవుని మల్లికార్జున్, యూత్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, సార్ల లింగం, స్వాములపల్లి రమేష్,ఏర్పుల రాజు తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో సార్లకోల్‌బాయి కనకయ్య, పంజా మల్లేశం, పుట్ట శ్రీనివాస్, పాశం నర్సింలు,గొల్లపల్లి దశరథం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ వాసవి**

**హుస్నాబాద్, జూలై 2, ప్రభాతవార్త :** మహిళలు, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ వాసవి, జిల్లా సర్వశిక్ష అభియాన్ కోఆర్డినేటర్ భాస్కర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆదర్శ (మోడల్ స్కూల్) పాఠశాలలో జిల్లా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో మహిళలు,బాలికలను వారికి ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది,లీగల్ సర్వీస్ సొసైటీ మెంబర్ కిరణ్ వారికి ఉన్న చట్టాలను,హక్కులను వివరించాగా. సంఘం ప్రతినిధులు సైబర్ నేరాలు,చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలు,మహిళా హెల్ప్‌లైన్ సేవలను గురించి అవగాహన కల్పించారు.మహిళలు ఎలాంటి ఇబ్బందులకు గురైనా ఏదైనా సమస్యల్లో ఇరుకున్నా హెల్ప్‌లైన్ నంబర్ 181,చైల్డ్ హెల్ప్‌లైన్ కొరకు 1098 నంబర్లకు సంప్రదించాలన్నారు.నూతనంగా వచ్చిన చట్టాల ప్రకారం కఠిన చర్యలు అమలులోకి వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్లు సంపత్,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణతో పాటు జెండర్ స్పెషలిస్టులు లావణ్య.పద్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వాసవి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న రమేష్‌యాదవ్ తదితరులు

## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**నాగల్‌గిద్ద, జూలై 2, ప్రభాతవార్త:** గ్రూప్ 2 3తో పాటు టిజిపిఎస్‌పై ఉన్న సిబిఐ కేసులను తక్షణమే పరిష్కరించి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బిజెవైఎం మండల అధ్యక్షులు రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. నాగల్‌గిద్దలోని రెవెన్యూ కార్యాలయంలో రమేష్‌యాదవ్ ఇంచార్జి తహసీల్దార్ అబ్దుల్ మాగ్నికి వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో నాయకులు నాగిశెట్టి పాటిల్, పుండ్లిక్, అనిల్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్‌డిఓ


తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేస్తుననఆర్‌డిఓ రమాదేవి

**అల్లాదుర్గం, జులై 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాన్ని మంగళవారం ఆర్‌డిఓ రమాదేశి ఆకస్మికంగా తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. కార్యాలయంలోని ధరణి పెండింగ్ ధరఖాస్తులను, మీసేవ సర్టిఫికెట్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ధరఖాస్తులను పరిశీలించారు. కార్యాలయం అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తుండటం పట్ల ఆర్‌డిఓ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్, డిప్యూటీ తహసీల్దార్ ఇమ్రాన్, సర్వేయర్ రాజు, రెవిన్యూ సిబ్బంది కృష్ణ, సాయిలు, మల్లయ్య, లింగమ్మ పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

**-ఎస్టీయు మెదక్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు**

**పాపన్నపేట, జూలై 2, ప్రభాతవార్త:** బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని ఎస్టీయు టిఎస్ మెదక్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పరికి దుర్గరాములు ప్రభుత్వానికి సూచించారు. మంగళవారం దుర్గరాములు మాట్లాడుతూ జూన్ 30న స్థానచలనం అయ్యారని, రేషనలైజేషన్ పేరిట సదరు ఉపాధ్యాయులకు రిలీవ్ ఆర్డర్లు ఇవ్వలేకపోతుండటంతో ఉపాధ్యాయులు సమస్యలతో సతమతమవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని దుర్గ రాములు వినతి చేశారు.

## వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**


మాట్లాడుతున్న ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్ టౌన్, జూలై 2, ప్రభాతవార్త :** ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని 11వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షన్‌లో 2024లో భాగంగా యూబిఆర్-బాసిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు తడి, పొడి చెత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇంట్లోనే తడి, పొడి చెత్తలను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. ఇంట్లో మొక్కలు ఉన్నవారు తడి,పొడి చెత్తలతో వేరు చేసుకుని కంపోస్టు ఎరువు తయారు చేసుకుని వాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్**

**హుస్నాబాద్ రూరల్, జూలై 2, ప్రభాతవార్త :** నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బిజెవైఎం హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు పోలోజు రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంఘం జిల్లా అధ్యక్షులు కర్ణకంటి నరేష్ హాజరై మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించలేక పోయాయని విమర్శించారు.ప్రభుత్వాలు నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నాయని మండిపడ్డారు. నిరుద్యోగ సమస్యలపై బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు ఆమరణ నిరాహార దీక్ష చేసుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకు మద్దతుగా చూసేందుకు వచ్చిన వారిని పోలీసులతో అక్రమంగా నిర్బందించడాన్ని తీవ్రంగా ఖండించారు.ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు,వారికి ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే సిఎం క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెవైఎంఉం హుస్నాబాద్ అసెంబ్లీ కన్వినర్ జేరిపోతుల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి భూశంకరా చారి, నాయకులు సాంబరాజు, సాయితో పాటు తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న బిజెవైఎం నాయకులు

## ఘనంగా రామాలయ వార్షికోత్సవం

**కల్హేర్, జూలై 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రామాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం డీసీసీ ప్రధానకార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని శ్రీసీతారాములను దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు భజన కీర్తనలతో మారు మ్రోగింది. గ్రామస్థులు చిన్నలు పేద్దలు ఆనందోత్సవాలతో రామాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, సంజీవ్ పటేల్, తుకారాం, రమేష్, జానిపటేల్, వీర్‌శెట్టి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత

**చౌటకూరు, జులై 2, ప్రభాతవార్త:** ఇటీవల మృతి చెందిన చౌటకూరు గ్రామానికి చెందిన కొన్యాల కాశయ్య కుటుంబానికి పిఆర్ఆర్ ట్రస్టు చైర్మన్ పార్కుల రామిరెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయాన్న మంగళవారం అందచేశారు. గ్రామంలో ఎవరు మృతిచెందినా ట్రస్టు తరఫున సహాయాన్ని అందచేస్తామని చైర్మన్ రామిరెడ్డి తెలిపారు. గ్రామంలోని పాఠశాలలో విద్యను అందుకుంటున్న పేద విద్యార్థులకు బూట్లు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పరకల రమేష్, ప్రధాన కార్యదర్శి ఆగమయ్య, యువత అధ్యక్షులు రవీందర్, మొగులయ్య, సారా రాములు, లలిత పాల్గొన్నారు.

## నేడు ఎంపిపి, జడ్‌పిటిసిలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం

**కొల్చారం, జూలై 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నేడు(బుధవారం) ఉదయం 11.00 గంటలకు ఎంపీపీ, జెడ్పీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మీనర్సింలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు పదవీ కాలం ముగుస్తున్నందున వారికి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి హాజరవుతారని తెలిపారు. అందరూ సకాలంలో హాజరై ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అమ్మ పేరుతో చెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షులు కోణం విఠల్

**పెద్దశంకరంపేట, జూలై 2 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు గ్రామాలలో బూత్ స్థాయి వరకు అమ్మ పేరుతో చెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండలస్థాయి కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో బూత్ స్థాయి వరకు ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో చెట్టును నాటే కార్యక్రమంపై ప్రజలకు బీజేపీనాయకులు, కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు సూర్యప్రకాష్, శ్రావణ్ కుమార్, మంగలి కృష్ణ, విజయ్ కుమార్, గంగారెడ్డి, సురేందర్, విఠల్, సుభాష్, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట


అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

**గుమ్మడిదల, జూలై 2 ప్రభాతవార్త:** మండలంలోని దోమడుగు, బొంతపల్లి, గుమ్మడిదల, రామ్‌రెడ్డిబావి, అనంతారం, మంబాపూర్, నల్లవల్లి, కొత్తపల్లి, నాగిరెడ్డిగూడెం గ్రామాలలో స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సద్ది ప్రవీణ్, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్ చేతుల మీదుగా 2 కోట్ల 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, 20 లక్షల సీఎస్ఆర్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కావలసిన అవసరాలను తెలుసుకొని వారికి అందివ్వడంలో, గ్రామాలను అభివృద్ధి పరచుకోవడంలో ముందున్నామని, ఆధునియ యుగంలో ఆధునిక పోకడలకు అనుగుణంగా కావలసిన సదుపాయాలు సమకూర్చే విధంగా ప్రభుత్వం తోడ్పడుతుందని అన్నారు. ప్రభుత్వం రాబోయే రోజుల్లో అనేక కొత్త పథకాలతో పేద ప్రజలను ఆదుకునే విధంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంపీహెచ్‌వో దయాకర్‌రావు, దోమడుగు ఎంపీటీసీ గోవర్ధన్‌గౌడ్, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, సద్ది విజయభాస్కర్‌రెడ్డి, సీజీఆర్ ట్రస్టు చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచులు చిమ్ముల నరసింహారెడ్డి, అనిశెట్టి రాజశేఖర్, పలుగు గోవర్ధన్‌రెడ్డి, కంజర్ల శ్రీనివాస్, కొరివి ఆంజనేయులు, నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, నక్క వెంకటేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## బొడ్మట్‌పల్లి వీరభద్రాలయంలో చోరీ

**టేక్మాల్, జూలై 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి వీరభద్రాలయంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరబడి ఆమ్మవారి ముక్కు పుడక, తాలి బొట్టు, వీరభద్రుని వెండి తిలకం, వెండి కళ్లు, వెండి మీసాలను చోరీ చేశారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మెన్ బస్వరాజ్ పాటిల్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి సీసీ పుటేజీలను పరిశీలించారు. గత నెల 23న రాత్రి ఆలయ హుండిని పగులగొట్టే ప్రయత్నం చేసిన వారి ప్రయత్నంలో విఫలం అయ్యారు. తిరిగి జూలై 1 రాత్రి ముగ్గురితో చోరికి పాల్పడ్డట్టు సీసీ పుటేజీల్లో కనిస్తుంది. ఆలయాల్లోనచోరికి పాల్పడి గ్రామంలో భయాందోళన రేపిన ఆ దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ కొరింది.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

**అక్కన్నపేట, జూలై 2, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన అక్కన్నపేట మండలంలోని గొల్లపల్లి శివారులో జరిగింది.వివరాల్లోకి వెళ్తే మండలంలోని మల్లంపెల్లి గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు పీగుల రాజయ్య తన కుమారుడు పవన్‌లు మల్లంపల్లి నుండి హుస్నాబాద్‌కు వెళ్తుండగా ,హుస్నాబాద్ నుండి మరో వ్యక్తి ద్విచక్రవాహణంపై వేలేరు వెళ్తున్న ఇద్దరి వాహనాలు గొల్లపల్లి గ్రామ శివారులోని మిల్లు వద్ద ఎదురెదురుగా వెళ్లి ఢీకున్నట్లు ఆ గ్రామస్థులు తెలిపారు.విషయం గమణించిన స్థానికులు 108కు సమాచారం అందించగా వారిని చికిత్స నిమిత్తం హుస్నాబాద్ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. అయితే తీవ్ర గాయాలైన ముగ్గురి పరిస్థితి విషమంగానే ఉన్నట్లు అనిపిస్తోందని 108 డ్రైవర్ రవిందర్‌రెడ్డి సూచించారు.